


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 20-11-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 60 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మమతాతో బాబు భేటీ

**బీజేపీయేతర కూటమి ఏర్పాటు ప్రయత్నాల్లో చంద్రబాబు బిజీ..**

**పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీతో కీలక భేటీ..**

**ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుంటాం**



కోల్‌కతా:బీజేపీపై యుద్ధం ప్రకటించారు టీడీడీ అధినేత చంద్రబాబు. కమలదళానికి వ్యతిరేకంగా.. ప్రతిపక్షాలన్నిటిని కలిపి కూటమి కట్టే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

ఇప్పటికే జాతీయ స్థాయి పార్టీల నేతల్ని కలిసిన బాబు.. సోమవారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీతో భేటీ అయ్యారు. కూటమి ఏర్పాటుతో పాటూ తాజా రాజకీయాలపై చర్చించారు. జాతీయ స్థాయిలో కూటమి అనుసరించాల్సిన వ్యూహాలపై మమతతో చంద్రబాబు చర్చించారు.

త్వరలోనే బీజేపీయేతర కూటమి పార్టీలన్నీ సమావేశం కావాలని నిర్ణయించాయి. ఢిల్లీలో సమావేశమై.. భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 22న ఈ భేటీ నిర్వహించాలని భావించారు. కాని ఈ సమావేశాన్ని డిసెంబర్‌కు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుంటాం**

తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ్ బంగ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు భేటీ ముగిసింది. భాజపాయేతర పక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఇప్పటికే రాహుల్‌తో తరువాయి 2లో..

# ఖమ్మంలో క్లీన్‌స్వీప్ చేస్తాం



ఖమ్మం: సీతారామ ప్రాజెక్టును అడ్డుకొనేందుకు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన తెదేపా ఏ మొహం పెట్టుకొని ఖమ్మంలో అభ్యర్థుల్ని బరిలో దించిందని తెరాస అధినేత, సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ సీఎం చంద్రబాబు ఇక్కడకు ప్రచారానికి వస్తే ఆయనను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా ఎంతో ఉద్యమ చైతన్యం కల్గిన ప్రాంతమన్నారు. సోమవారం ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సమైక్య పాలనలో రాష్ట్రాన్ని తెదేపా, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాకు నీరివ్వకుండా ఎండబెట్టాయని మండిపడ్డారు. ఈ జిల్లాకు జరిగిన అన్యాయాల పరంపర మళ్లీ ఈ రోజు జరగబోతోందని, అంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాకు చాలా పెద్ద ప్రమాదం రాబోతోందన్నారు. తెదేపా మూడు స్థానాల్లో అభ్యర్థుల్ని బరిలో దించిందన్న ఆయన.. మన ప్రాజెక్టులను అడ్డుకున్న వ్యక్తులను గెలిపించి మన వేలితో మన కంటినే తరువాయి 2లో..

# గీతం విద్యాసంస్థల అధ్యక్షునిగా శ్రీభరత్



విశాఖ సిటీ : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో ప్రాంగణాలు కలిగిన గీతం విద్యా సంస్థలకు నూతన అధ్యక్షునిగా ఎమ్.శ్రీభరత్ నియమితులయ్యారు. గీతం విద్యాసంస్థల వ్యవస్థాపకులలో ఒకరు, గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి గత నెలలో స్వర్గస్తులు కావడంతో ఆయన స్థానంలో నూతన అధ్యక్షునిగా ఎమ్.శ్రీభరత్‌ను నియమిస్తూ గీతం సొసైటీ పాలకవర్గం సోమవారం జరిగిన సమావేశంలో తన నిర్ణయాన్ని ప్రకటించింది.

స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తికి మనువడు అయిన ఎమ్.శ్రీభరత్ పర్డు యూనివర్సటీ నుంచి 2010లో ఇండిస్ట్రియల్ ఇంజనీరింగ్ డిగ్రీని, 2016లో ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఎమ్‌బిఎ మరియు ఎమ్.ఎ.ఎడ్యుకేషన్ పూర్తి చేశారు.నాలుగు సంవత్సరాలుగా తరువాయి 2లో..

# టి-లోక్‌సభ ఎన్నికల్లో పోటీ

- ఇప్పటినుంచే జనసేన సమాయత్తం
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ చేయకపోవడంపై ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారు. నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు నిర్వహించి ఉంటే ఎక్కడెక్కడ పోటీ చేయాలనే దానిపై జనసేనకు ఒక ప్రణాళిక ఉందన్నారు. అయితే, ఎన్నికలు ముందుగానే రావడంతో కొత్తగా ఆవిర్భవించిన తమ పార్టీకి బరిలో నిలవడం ఒకింత కష్టతరమని భావించి పోటీ విరమించుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ఎన్నికలపై పార్టీలోని నాయకుల సమావేశం జరిగిందని, శాసనసభ ఎన్నికల్లో కాకుండా షెడ్యూల్ ప్రకారం జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించిందని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల కోసం జనసేన ఇప్పటి నుంచే సమయాత్తం అవుతుందని ప్రకటనలో స్పష్టంచేశారు.

# సంకల్ప సూరీడు

**301వ రోజు ప్రారంభమైన ప్రజాసంకల్పయాత్ర**



కురుపాం(విజయనగరం): రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న చంద్రబాబు పాలనను తుదముట్టించేందుకు, ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి నేనున్నానంటూ భరోసానిచ్చేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విజయనగరం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. జననేత 301వ రోజు పాదయాత్రను సోమవారం ఉదయం కురుపాం నియోజకర్గంలోని తోటపల్లి రిజర్వాయర్ నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి తోటపల్లి క్రాస్, నందివానివలస, గిజబ, దత్తివలస, గవరమ్మపేట, పెదమేరంగి జంక్షన్ మీదుగా సీమనాయుడు వలస వరకు వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగనుంది.

వైఎస్ జగన్ రాకతో పాద తరువాయి 2లో..

# శైవక్షేత్రాల్లో కార్తీక సందడి



హైదరాబాద్ : కార్తీక మాసం రెండో సోమవారాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నదుల్లో పుణ్య స్నానాలు ఆచరిస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాజమహేంద్రవరంలో గోదావరి ఘాట్లు భక్తులతో పోటెత్తాయి. సామర్లకోట, పిఠాపురం తదితర ఆలయాల్లో తరువాయి 2లో..

# పాలిటెక్నిక్ భవనాల నిర్మాణానికి 100 కోట్లు విడుదల

- అదనంగా 10 పాలిటెక్నిక్, 50 జూనియర్, 15 డిగ్రీ కళాశాలలు మంజూరు
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: రాష్ట్రంలో పాలిటెక్నిక్ కళాశాలలకు శాశ్వత భవనాలు, అదనపు భవనాల నిర్మాణానికి రూ. 100 కోట్లను మంజూరు చేసినట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. టెండర్ల ఖరారు ప్రక్రియ ప్రగతిలో ఉందని, రానున్న ఏడాది కాలంలో ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. సోమవారం కప్పరాడలోని ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో అదనపు భవన సముదాయం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని విద్య, విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వఇ కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌ను ఎదుర్కొంటున్నప్పటికీ విద్యా సౌకర్యాల విస్తరణకు అదనంగా 10 పాలిటెక్నిక్, 50 జూనియర్, 15 డిగ్రీ కళాశాలలు మంజూరు చేసిందన్నారు. విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీసి సమాజానికి, మానవాళికి ఉపయోగపడే ఆవిష్కరణలను చేసే విధంగా ప్రోత్సహించేందుకు జ్ఞానభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు తీవ్ర కృషి చేయడం జరుగుతోందన్నారు. ఇటీవల నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కోట్లాది రూపాయల పెట్టుబడులతో చాలా పెద్దపెద్ద కంపెనీలు ముందుకు వచ్చాయని, కొన్నింటిని ఇప్పటికే స్థాపించగా మరికొన్ని తరువాయి 2లో..



# సమ్మేటివ్ -1 పరీక్షలకు సర్వం సిద్ధం

- ప్రభుత్వ పరీక్షల నియమావళి తప్పనిసరిగా పాటించాలి ...
- మండల విద్యాశాఖాధికారి జి.జె.సుందర్ సింగ్ ...



పరీక్ష పత్రాలను సిద్ధం చేస్తున్న రీసోర్సు పర్సన్లు, సిబ్బంది

చోడవరం : ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 22 నుండి జరుగబోవు సమ్మేటివ్ -1 పరీక్షలకు ప్రశ్నపత్రాలను, మెటీరియల్‌ను సిద్ధం చేస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి జి.జె.సుందర్ సింగ్ సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలియజేశారు.

మండల వన రుల కేంద్రంలో ఎం.ఈ.ఒ పర్య వేక్షణలో క్లష్టర్ రీసోర్సు పర్సన్లు పాఠశాలవారీగా, మాధ్యమాల వారీగా ప్రశ్న పత్రాలను వేరు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయం 8 గంటలకు చోడవరం మండల వనరుల కేంద్రం నుండి పరీక్షాపత్రాలను తీసుకెళ్ల వలసిందిగా ఎం.ఈ.ఒ తెలిపారు. అలాగే ప్రభుత్వ విద్యాశాఖ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్షలను నిర్వహించాలని తెలియజేశారు.

## యడ్ల రమణమూర్తి మృతికి

# వైఎస్సార్ పార్టీ ప్రగాఢ సంతాపం



విజయనగరం: బాల్యం నుండి కలిసి చదువుకుని...కలిసి రాజకీయాల ద్వారా ప్రజా సేవకు వచ్చిన యడ్ల రమణమూర్తి తనకు ఎంతో ఆత్మీయుడని శాసనమండలి సభ్యులు, ఉత్తరాంధ్ర వైయస్సార్ సిపి కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. జిల్లా రాజకీయాలలో అత్యంత అను భవం కలిగిన వై.యస్సార్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడ్ల రమణమూర్తి అకాల మరణం పట్ల జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేస్తూ పార్టీ పరంగా సంతాపం తెలియజేసారు. వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలుపై పోరాడిన నేతగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. గ్రామీణప్రజల గొంతుగా ఆయన ప్రభుత్వ, ప్రైవేట్ నిర్వహణ సమావేశాల, సభలలో ప్రజల వాణిని వినిపించిన గొప్ప నాయకుడు రాజకీయాలలో వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన స్వయం కృషీవలుడని వైకాపా ప్రవస్తుతించింది. మండల పరిషత్ అధ్యక్షుడిగా, జెడ్పీటీసీగా, ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ రాష్ట్ర సభ్యునిగా, తెలుగుదేశంలో అనేక పదవులు నిర్వహించి, అపార అనుభవం గడించిన రాజకీయనేతగా రమణమూర్తి జిల్లా రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు.

జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీలో పరిణితి చెందిన నేతగా పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివి. ఆయన మరణంతో వైకాపా బలమైన బీసి నేతను కోల్పో యింది. యడ్ల రమణమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంభ సభ్యులకు మానసిక స్థైర్యాన్ని కలగాలని జిల్లా యస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.



**ఆగస్టు 1, 2017 నుండి జిఎస్‌టి అమలు జరపడముపై లోపాలను అధికమించి, చిక్కుముళ్లను విప్పాలని, ఈనెల 15 నుండి జరుపుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం జివియంసి ఆవరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, వీరారెడ్డి, గొంప చంద్రమౌళి, రాజాన వెంకటరావు, సాధురావు, వీరభద్రారావు, జాయింట్ సెక్రటరీ పి.వి.సత్యం, ట్రెజరర్ నరసింగరావు, సిహెచ్.రాజు, రవీంద్ర, పియస్. ప్రసాద్, పిల్లా సూరిబాబు, దేముడు మరియు అన్ని జోన్ల సమ్మె సమన్వయ కమిటీలు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.**

## ప్రతీ ఒక్కరూ

# మరుగుదొడ్లు వాడాలి




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం ఏడో వార్డులో సంకల్ప సొసైటీ సభ్యులు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా 7వ వార్డులో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంకల్ప సొసైటీ డిసి కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మరుగుదొడ్లు వాడుకోవాలన్నారు. బయట మలమూత్ర విసర్జన చేయరాదన్నారు. బయట మలవిసర్జన చేయడం వలన అనేక జబ్బులు వస్తాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వాడాలన్నారు. ఈ కార్యక్రమానికి సంకల్ప సొసైటీ ప్రెసిడెంట్ రామకృష్ణ, సంకల్ప సభ్యులు పాల్గొన్నారు.

## చెత్త నుండి
## సంపద తయారీ కేంద్రాలు పరిశీలన



**చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మండల స్థాయి అధికారులు**

గొలుగొండ : చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను గొలుగొండ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పరిశీలించారు. సోమవారం లింగంపేట, కొత్త మల్లంపేట , అమ్మపేట, లింగందొరపాలెం గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్ర పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్డీ త్రిమూర్తులు మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 16 కేంద్రాల నిర్మాణం పూర్తి చేసుకుని తడి, పొడి చెత్త సేకరణలతో ఎరువులు తయారు చేస్తున్నారన్నారు. అలాగే మిగిలిన గ్రామాల్లో కూడా ఈ కేంద్రాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## ‘భవిత’ కేంద్రంలో
# దివ్యాంగులకు క్రీడాపోటీలు

- అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవానికి ఏర్పాట్లు



చోడవరం : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల భవిత కేంద్రంలో సోమవారం దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. రన్నింగ్, మ్యూజికల్ ఛైర్, తాడాట తదితర క్రీడలను మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో నిర్వహించారు. 30 మంది దివ్యాంగులు ఈ పోటీల్లో పాల్గొనగా వారిలో 10 మంది విజయం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఒ సుందర్ సింగ్ మాట్లాడుతూ విజేతలను జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలకు పంపనున్నట్లు తెలియజేసారు. క్రీడలతో దివ్యాంగులు శారీరకంగా, మానశికంగా చైతన్యవంతమవుతారని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రంలో దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో బోధన జరుగుతోందన్నారు.

# ఫిర్యాదుల పరిష్కార నివేదికలు కావాలి: జిల్లా ఎస్పీ అధికారులకు సూచన



విజయనగరం: జిల్లా కేంద్రంలో పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 22 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ జి.పాలరాజు స్వీకరించారు.భోగాపురం మండలంకు చెందిన అల్లం జయలక్ష్మి ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తన తల్లి మరణానంతరం వీలునామా ద్వారా సంక్రమించిన పేడాడ గ్రామంలోగల భూమిని అనుభవిస్తున్నట్లు, సదరు భూమిని విక్రయించకుండా మా బంధువులు అయిన ప్రసాద్ మరియు ఇతర కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరువురి డాక్యుమెంట్లును పరిశీలించి, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా భోగాపురం సిఐను ఆదేశించారు.విజయనగరం పట్టణానికి చెందిన గాడు సురేష్ ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తనకు 2014లో జ్యోత్స్న అనే అమ్మాయితో వివాహం జరిగినట్లు, తన భార్యపై ఆమె తల్లి పద్మ ఒత్తిడి చేసి, నాతో కాపురంకు రాకుండా చేస్తున్నారని, వైఎస్ఆర్ నగదర్‌లో తాను కొన్న ఇంటి డాక్యుమెంట్లును మా మామయ్య అతని వద్దపెట్టుకొన్నారని, సదరు ఇంటిలో వేరే వాళ్ళకు అద్దెకు ఇచ్చి, అద్దెను కూడా వారే తీసుకుంటున్నారని, తాను వేరేఇంటిలో బయట అద్దెకు ఉంటూ అద్దె చెల్లిస్తున్నానని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇంటి డాక్యుమెంట్లును పరిశీలించాలని, కౌన్సిలింగు నిర్వహించాలని, న్యాయరేయాల్సిందిగా విజయనగరం 2వ పట్టణ సిఐను అదేశించారు.కొత్తవలస మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన కోట నాగార్జున ప్రసాద్ ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ కొత్తవలసకు చెందిన ఫైనాన్సర్ కర్రి వెంకట రెడ్డి అనే వ్యక్తి తనపై దౌర్జన్యం చేసి తన బజాజ్ పల్సర్ మోటారుసైకిలును, సెల్ ఫోనును తీసుకొని వెళ్ళిపోయినట్లు, ఈ విషయమై కొత్తవలస పోలీసులు కేసు నమోదు చేసినారని, తీసుకొని వెళ్ళిన మోటారు సైకిలు, ఫోను తనకు ఇంత వరకు ఇవ్వలేదని, న్యాయంచేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఫిర్యాదును పరిశీలించి, న్యాయంచేయాల్సిందిగా కొత్తవలస సిఐను ఆదేశించారు.గుర్ల మండలం కొండగండ్రేడుకు చెందిన మరడాపు అప్పలకొండ ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తన కుమార్తెనురామతీర్ధానికి చెందిన శివకు ఇచ్చి 2016లో వివాహం జరిపించాము. నా కుమార్తె అనారోగ్యం పాలవ్వగా నాఅల్లుడు మా ఇంటికి తీసుకొని వచ్చి, నా కుమార్తెను మా వద్దనే వదిలి వెళ్ళిపోయినాడు. మేము పెద్ద మొత్తం ఖర్చు చేసినప్పటికీ ఆమె చికిత్స పొందుతూ చనిపోయింది. చంద్రన్న భీమా ప్రభుత్వం మంజూరు చేసిన రూ॥ 2 లక్షలును తన అల్లుడు తీసుకొని వెళ్ళిపోయినాడని, తాము ఖర్చు చేసిన నగదును కూడా తిరిగిచెల్లించలేదని, న్యాయం చేయాల్సిందిగా ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరు కుటుంబాలను పిలిపించి మాట్లాడాలని, న్యాయం చేయాల్సిందిగా నెల్లిమర్ల ఎస్ఐను ఆదేశించారు.విజయనగరం పట్టణానికి చెందిన నరసింగరావు అనే వ్యక్తి ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తన భార్య గత ఐదు రోజులుగా కనిపించడం లేదని, ఈ విషయమై ఫిర్యాదు చేయ్యగా విజయనగరం 1వ పట్టణ పోలీసులు మిస్సింగుకేసు నమోదు చేసారని, తన భార్య ఆచూకీ త్వరితగతిన కనుగొనాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ చర్యలు తీసుకోవాల్సిందిగా విజయనగరం 1వ పట్టణ సిఐను ఆదేశించారు.అధికారులతో ఫోనులో మాట్లాడి, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు పోలీసుఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు జి. రామకృష్ణ, వై.వి. శేషు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## పాలిటెక్నిక్ భవనాల నిర్మాణానికి 100 కోట్లు విడుదల

ప్రగతి పథంలో ఉన్నాయన్నారు. అందుకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. విద్యావంతులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతికింద రూ. 1,000లు అందజేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. దేముడు, సాంకేతిక విద్యా శాఖ ప్రాంతీయ సంచాలకులు జె. సత్యనారాయణ మూర్తి, ఏపిడబ్ల్యుఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదినారాయణ తదితరులతో పాటు విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మమతాతో బాబు భేటీ

పాటు అనేక మంది జాతీయ స్థాయి నాయకులను కలిసిన చంద్రబాబు సోమవారం సాయంత్రం మమతా బెనర్జీతో సమావేశమయ్యారు. భాజపాకు వ్యతిరేకంగా పోరాటం చేసే అంశంపై కీలకంగా చర్చించినట్టు సమాచారం. ఈ భేటీ ముగిసిన అనంతరం ఇద్దరు నేతలూ మీడియాతో సంయుక్తంగా మాట్లాడారు. తొలుత సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మమతతో అనేక విషయాలు చర్చించానన్నారు. ఈ నెల 22న దిల్లీలో ఏర్పాటు చేయాలనుకున్న సమావేశం ఐదు రాష్ట్రాల ఎన్నికల కారణంగా వాయిదా పడిందని చెప్పారు. పార్లమెంట్ శీతకాల సమావేశాలకు ముందే భాజపాయేతర పక్షాల నేతలంతా సమావేశం కానున్నట్టు తెలిపారు. అంతా ఏకతాటిపైకి వచ్చాక ఐక్య పోరాటాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళికను రూపకల్పన చేస్తామన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకొనేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీఎస్పీ అధినేత్రి మాయావతితో కూడా సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపారు. దేశంలో రాజ్యాంగబద్ధ సంస్థలను కాపాడుకోవాల్సి ఉందన్నారు. అనంతరం మమతా బెనర్జీ మాట్లాడుతూ.. దేశాన్ని పరిరక్షించుకొనేందుకే కలిసి నడుస్తున్నామని చెప్పారు. ఇంతకుముందు తాము కర్ణాటకలోనూ చర్చలు జరిపామని మమత వెల్లడించారు.

## గీతం విద్యాసంస్థల అధ్యక్షునిగా శ్రీభరత్

గీతం పాలక వర్గ సభ్యుడుగా వ్యవహరిస్తున్న శ్రీభరత్ టై అమరావతి బోర్డు సభ్యుడిగా హైదరాబాద్ ఎంజెల్స్, ఆంధ్రా ఎంజెల్స్ క్రియాశీల సభ్యుడిగా కూడా ఉన్నారు. తెలుగు రాష్ట్రాలలో స్టార్టప్ కంపెనీలకు పెట్టుబడి దారునిగా, సలహదారునిగా వ్యవహరిస్తున్నారు.వీటితో పాటు 460 మెగావాట్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ నెలకొల్పడంలో,3.5 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటులో అపార అనుభవం గల శ్రీభరత్ అట్లాంటా మేయర్ ఇన్నోవేషన్ టీమ్‌లో ఒకడిగా సేవలందించారు. జల విద్యుత్ ఉత్పాదన, రసాయనిక వ్యర్థాల శుద్ధి వంటి అంశాలపై సాంకేతిక పరిజ్ఞానం గల శ్రీభరత్ గీతం హైదరాబాద్ ప్రాంగణం విస్తరణలో సహితం కీలక పాత్ర పోషించారు. కాగా గీతం అధ్యక్షునిగా నియమితులైన శ్రీభరత్ ను గీతం సొసైటీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ, గీతం కార్యదర్శి బి.వి.మోహనరావు తదితరులు అభినందించారు.

## ఖమ్మంలో క్లీన్‌స్వీప్ చేస్తాం

పొడుచుకుందామా? అని అన్నారు. సీతారామ ప్రాజెక్టును అడ్డుకొనేందుకు చంద్రబాబు ప్రయత్నించడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఆ లేఖను వాపస్ తీసుకుంటారా లేదా? ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు? చంద్రబాబు జిల్లాకు వస్తే తొలుత దానిపై సమాధానం చెప్పాకే రావాలన్నారు.

ఆయన డైనమిజం వల్లే పాలేరు పచ్చబడింది!

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురించి చెబితే జగమెరిగిన బ్రాహ్మణుడికి జంధ్యం వేసినట్టు ఉంటుందన్నారు. ఆయన తనకు ఆప్త మిత్రుడని, ఆయన గొప్పతనమేంటో ప్రజలకు తెలుసునన్నారు. ఆయన చేవ కల్గిన నేత అన్నారు. ఆయన లేకపోతే పది నెలల్లో ఒక ప్రాజెక్టు పూర్తికావడం కష్టమన్నారు. అదీ ఆయన డైనమిజానికి నిదర్శనమని ప్రశంసించారు. కాంగ్రెస్, తెదేపా హయాంలో నీటి ప్రాజెక్టులను ఎందుకు కట్టలేదని నిలదీశారు. ఎందుకు పాలేరును ఎండబెట్టారు? అని ప్రశ్నించారు.

ఎన్నికల్లో గెలుపు మాదే!

ఎన్నికలు వస్తాయి, పోతాయి. గతంలో ఖమ్మం నుంచి ఒక సీటు గెలిచాం. అయినా అధికారంలోకి వచ్చాం. కాబట్టి, ఖమ్మం యావత్తు పార్టీలకు అతీతంగా ఆలోచించాలన్నారు. పొలాలకు నీళ్లు రానీయం.. మాకు ఓటేయండి అంటే వేయడానికి అమాయకులమా? తెరాస అధికారంలోకి రాకుండా ఎవరూ అడ్డుకోలేరు. ప్రాజెక్టులను అడ్డుకునేవాళ్లను గెలిపిస్తామా? కంటితుడుపుగానే గతంలో తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మించారు. ఖమ్మంలో పోడుభూముల సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చిస్తాను అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఖమ్మంలో క్లీన్ స్వీప్

ఖమ్మం జిల్లా పోరాటాల గడ్డ. ఎంతోమంది తలపండిన నేతలు పుట్టిన భూమి. ఇక్కడ ఉద్యమ చైతన్యం బాగా ఉంది. రాజకీయానికి వచ్చేసరికి మాకు అనేక కారణాల వల్ల ఇక్కడ సరైన ఫలితాలు వచ్చేవికావు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఖమ్మంలో ఈసారి నాకున్న అంచనా ప్రకారం 10కి 10 సీట్లు తెరాస గెలవబోతోంది అని కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు.

కులాల కుల్లు, దొంగ డబ్బు ప్రభావం, గజకర్ణ, గోకర్ణ విద్యలు ఎన్ని ఉన్నా అవేవీ ఖమ్మంలో ఉన్న ప్రజల చైతన్యం ముందు అవి నిలబడవు. ఎన్నికలు వచ్చినప్పుడు కొన్నిశక్తులు, వ్యక్తులు తమ స్వార్థం కోసం అనేక ప్రచారాలు చేస్తుంటాయి. ఆ మాటల ప్రవాహంలో కొట్టుకొని పోవద్దు. ఉద్యమ సమయంలో మేం ఏం చెప్పామో తెలంగాణ వచ్చాక రాష్ట్రంలో వందకు వంద శాతం అదే జరుగుతోంది. దేశంలో అవాకులు చెవాకులు మాట్లాడటం కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నూరుశాతం అమలుచేసిన పార్టీ మాదే. దీనిపై ఎక్కడైనా మాట్లాడేందుకు సిద్ధం అని అన్నారు.

## సంకల్ప సూరీడు

యాత్ర సాగుతున్న మార్గంలో పండుగ వాతారణం నెలకొంది. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న ఆ సంకల్ప సూరీడు తమ ప్రాంతానికి రానున్నాడనీ.. తమ జీవితాల్లోకి వెలుగులు తెచ్చేందుకు పాటుపడుతున్నాడనీ.. ఆయనతో తమ గోడు చెప్పుకుని గుండెల్లోని వేదన దింపుకోవచ్చునని జనం ఆరాట పడుతున్నారు. జననేత తమ ప్రాంతానికి ఎప్పుడు వస్తాడా అని ఎదురు చూస్తున్నారు.

## శైవక్షేత్రాల్లో కార్తీక సందడి

భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ద్రాక్షారామం భీమేశ్వరాలయానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో వ్రత మండపాలు కిటకిటలాడాయి. ఒంగోలులో రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంతోపాటు శివాలయాలన్నీ ముకంటి నామస్మరణతో మారుమోగాయి. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఎరగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లెలచెరువు, డోర్నాలలోని శివాలయాల్లో కార్తీక దీపారాధన చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

శ్రీశైలం ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం రెండో సోమవారం, ఏకాదశి కావడంతో భక్తులు అధికంగా తరలివచ్చారు. పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపారాధన చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు, ఉమామహేశ్వర వ్రతాలు నిర్వహించారు. ఉచిత దర్శనానికి 8 గంటలు, ప్రత్యేక దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయంలో భక్తుల రద్దీ కారణంగా ఆర్జిత సేవలు రద్దు చేశారు. వరంగల్‌లోని వేయిస్తంభాల గుడిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బేస్ట్ రీజియన్ ఛైర్మన్ అవార్డు అందుకున్న రామజోగారావు

నర్సీపట్నం : సోమవారం విశాఖపట్నం వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో జిల్లా వి-208ఎ డిస్కాన్ కార్యక్రమంలో వాసవీ క్లబ్ సంవత్సర కాలంగా చేసిన అన్ని కార్యక్రమాలను విశ్లేషించి పరిశీలించారు. అనంతరం నర్సీపట్నం వాసవీ రీజియన్-6 జోన్ ఛైర్మన్ అయిన ఎస్.రామజోగారావుకు బేస్ట్ రీజియన్ ఛైర్మన్ అవార్డు అందజేశారు. జిల్లా వి 2008 గవర్నర్ రవికుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. నర్సీపట్నం ప్రాంత రీజియన్ పరిధిలోని పాములవాక, నర్సీపట్నం, పెదబొడ్డేపల్లి, యర్రవరం, రోలుగుంట, కొత్తకోట వనితి వాసవీ క్లబ్‌కు రీజియన్ ఛైర్మన్‌గా ఉత్తమ సేవలను గుర్తించి జిల్లాలోనే ఉత్తమ రీజియన్ ఛైర్మన్‌గా ఎస్.రామజోగారావు గుర్తింపు అవార్డును ప్రధానం చేశారు. ప్రముఖ సైకియాటిస్ట్, వాసవీ క్లబ్ మాజీ ఇంటర్‌నేషనల్ అధ్యక్షులు గంపా నాగేశ్వరరావు, డాక్టర్ సిఎస్.కుమార్, ఎస్.నర్సింహమూర్తి చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు.

# దూరవిద్యావిధానమే భవిష్యత్ ఆశాకిరణం

- ఇగ్నో వ్యవస్థాపక దినోత్సవంలో ముఖ్య అతిథి ప్రొ. వైసి.సింహాద్రి
- విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ఘనంగా జరిగిన వేడుకలు
- వివిధ పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతి ప్రదానం

విశాఖపట్నంః రాబోయే కాలంలో సాధారణ విశ్వవిద్యాలయాల్లో కంటే దూరవిద్యావిధానంద్వారానే ఎక్కువమంది నాణ్యమైన విద్యనభ్యసిస్తారని ఆంధ్ర, నాగార్జున, పాట్నా మరియు బనారస్ హిందూ విశ్వవిద్యాలయాల విశ్రాంత కులపతి, ఆచార్య వై. సి. సింహాద్రి అన్నారు. ఈరోజు విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో జరిగిన ఇందిరాగాధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) 33వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన విద్యార్థులు, ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. ఇగ్నోతో పాటు ఇతర దూరవిద్యా సంస్థలే ఇకముందు ఉన్నత విద్యనందించడంలో ముఖ్య భూమిక వహిస్తాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్య స్థితిగతులు, భారత దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల పరిస్థితులపై వివరణాత్మక ప్రసంగం చేసారు. ఉత్తరాంధ్రలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు నైపుణ్యాధారిత కోర్సులు అందించడంలో ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఇగ్నో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి, భారత పూర్వ ప్రధాని, భారత రత్న శ్రీమతి ఇందిరాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. 19.11.2018 (సోమవారం) ఉదయం 10 గంటలకు వివిధ ఇగ్నో కార్యకలాపాలు, కార్యక్రమాలు, అధ్యయన సామగ్రి వివరాలతో కూడిన ప్రదర్శన ముఖ్య అతిథి ఆచార్య వై.సి.సింహాద్రి చేతులమీదుగా ప్రారంభమయింది. తరువాత జరిగిన కార్యక్రమంలో సభకు అధ్యక్షత వహించిన డా.ఎస్. రాజారావు ముందుగా ఈ కార్యక్రమ ప్రాశస్త్యం, ప్రాంతీయ కేంద్ర కార్యకలాపాల వివరాలు సభకు అందించారు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మరియు ఉన్నత




భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, ధృవపత్రాలు ముఖ్య అతిథి చేతులమీదుగా అందించారు.

వీటితో పాటు ఇగ్నోలో బి.కాం చదువుకొని, సి.ఏ పరీక్షలలో అఖిల భారత స్థాయిలో 13వ స్థానంలో నిలిచిన యువకుడు ఎం. వెంకట ప్రణీత్ ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు నిర్వహించిన ఈ కార్యక్రమంలో . ఏ.ఎల్.పి. రావు, సహాయ రిజిస్ట్రార్, ఇగ్నో ఉద్యోగులు, ఇగ్నో అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు, సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ( విజయ ప్రభ, సబ్బవరం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బి. గోవిందు, ఇగ్నో సహాయ సమన్వయకర్తలు సురేశ్, రామకృష్ణ, ఇగ్నో విద్యార్థులు, పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్.సి.సెల్ అధ్యక్షునిగా సిద్ధార్థ రాజు

విశాఖపట్నంః విశాఖ ఉత్తర నియోజికవర్గం వైస్సార్ కాంగ్రెస్ ఎస్.సి.సెల్ అధ్యక్షునిగా 35వ వార్డుకు చెందిన వై.సిద్ధార్థ రాజు నియమితులైనారు. ఈ సందర్భంగా సీతమ్మదారలో గల విశాఖ ఉత్తర నియోజికవర్గ సమన్వయకర్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కె కె రాజును కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కె. కె. రాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరుని సన్నిధిలో అన్న ప్రసాద వితరణ

విశాఖపట్నంః అస్సాం గార్డెన్స్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో 2వ సోమవారం కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉమాచంద్రమౌళీశ్వరులకి ఆలయ అర్చకులు వై.వి.శర్మ అభిషేకములు, ప్రత్యేక పూజలు, పుష్పార్చనలు ఘనంగా నిర్వహించి ఉమా చంద్రమౌళీశ్వరునికి నివేదన, నీరాజనం, మంత్రపుష్పములు సమర్పించడమైనది.

అనంతరం ఉమాచంద్రమౌళీశ్వరుని సన్నిధిలో భక్తులకు నారాయణ సేవ అన్నప్రసాద వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రేమసమాజం గౌరవ కార్యదర్శి మట్టపల్లి హనుమంతురావు హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

అన్నిదానాల్లో కల్లా అన్నదానం గొప్పదని ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా అన్నప్రసాద వితరణ చేయాలన్నారు. క్రమం తప్పకుండా ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఆలయ అధికారులను సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

# సింహాచలం ఆలయ ఈవోపై అట్రాసిటీ కేసు

సింహాచలం : సింహాచలం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పై ఐదవ పట్టణ పోలీస్ ఠాణాలో అట్రాసిటీ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే మాధవధారకు చెందిన డానియల్ సునీల్ కుమార్ ఉడాకాలనీలో ఇదే స్థలంలో గడచిన 30సంవత్సరాల నుండి నివాసముంటున్నా తనయింటి ప్రహరీగోడను దేవస్థాన భూపరిరక్షణ సిబ్బంది కూలగొట్టారని అందుచేత ఈవో పై (షెడ్యూల్ కాస్ట్) కొందరి సిబ్బందిపై అట్రాసిటీ కేసు క్రింద ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అప్పన్న నిత్యాన్నప్రసాదానికి లక్ష విరాళం

సింహాచలం: శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి నిత్యాన్నదాన ప్రసాదంకు విజయనగరం , కంటోన్మెంట్ వాస్తవ్యములు పి.సూర్యారావు రూ.1,01,118/-లు విరాళంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఆర్ వివి ఎస్ ఎస్ ప్రసాద్ కు అందించారు. ఆలయ మర్యాదలప్రకారం దాతకు స్వామివారి ప్రత్యేక దర్శనం , వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు , డిడి రూపేణావిరాళం ఇచ్చినా సంబందిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్ కు సంప్రదించవచ్చు లేదంటే నేరుగా మమ్మల్ని అంటే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరని కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

# ఎస్.సి.సెల్ అధ్యక్షునిగా వై.సిద్ధార్థ రాజు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజికవర్గం వైస్సార్ కాంగ్రెస్ ఎస్.సి.సెల్ అధ్యక్షునిగా 35 వ వార్డు కు చెందిన వై.సిద్ధార్థ రాజు నియమితులైనారు.

ఈ సందర్భంగా సీతమ్మదార లో గల విశాఖ ఉత్తర నియోజికవర్గ సమన్వయకర్త వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కె కె రాజు ను కలిసి పుష్పగుచం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కె. కె. రాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనుకుల్లా పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



*హరిహర సుత అయ్యాప్ప స్వామి వారికీ నేడు మాధవధార లో మాధవస్వామి కల్యాణమండపం దగ్గర సాయంత్రం 6 గంటలు నుంచి భారీ అంబలం పూజా కార్యక్రమం నిర్వహిస్తునట్టు అయ్యాప్ప స్వామి పీఠం సభ్యులు తెలిపారు. కావున ఈ కార్తీక మాసంలో మాలలు వేసుకున్న భక్తులందరూ ఈ పూజ కి విచేయాలని గురు స్వామి సంతోష్ (టీ.సి.బాయ్స్ ) పిలుపునిచ్చారు.*

## తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

*గిరిజనసంక్షేమ శాఖామంత్రి కిడారి శ్రావణ్ బాబు*



అనంతగిరి : మండలంలో రాష్ట్ర గిరిజన మరియు ప్రాథమిక ఆరోగ్య శాఖ మంత్రి కిడారి స్రావన్బాబు అట్టహాసంగా అనంతగిరి మండలం లో పర్యటించారు ఆయనను మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు అలాగా అధికారులు ఘన స్వాగతం పలికారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు హాజరై తెలుగుదేశం కార్యకర్తలు నాయకులకు సభ్యత్వం మండల సమస్యలు గూర్చి అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు వారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అలాగే కష్టకాలం ఉన్న రాష్ట్రానికి ఇప్పుడిప్పుడే చంద్రబాబు గారు రూపకల్పన చేస్తున్నారని లోటు బడ్జెట్ తో విడిపోయిన మనం రెండంకెల వృద్ధి రేటు సాధించగలిగారు అంటే బాబు గారి అనుభవ మే నిదర్శనమని వారు అన్నారు అందుకు మండలంలో గల నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ కోసం పని చేసి ఏకధాటిగా 2019 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని వారు అన్నారు అలాగే మన నియోజకవర్గం లో ఇప్పుడున్న సత్యం కన్నా రెండింతలు పెరగాలని ప్రజలకు కార్యకర్తలకు నాయకులు నిత్యము చేరువై ఉండాలని పాలను పంచుకోవాలని వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని వారు అన్నారు మండలంలో ఉన్న సమస్యలను నా దృష్టికి చూస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు మంత్రికి గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం మల్లేశ్వరరావు ఎస్ రాంబాబు రఘు ది బాలకృష్ణ లు తుల సమస్యలకు పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు .

ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్ నెంబర్ అబ్రహం వారి వెంట ఉన్నారు అలాగే మండల నాయకులు ఎంపీపీ పైడితల్లిజెడ్ పి వైస్ చైర్ పర్సన్అప్పారావు బుజ్జిబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భారత మాజీ ప్రధాని ,ఉక్కుమహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా టెక్కలి పట్టణంలో ఇందిరమ్మ కూడలి వద్ద ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించి అనంతరం కాంస్యవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కేంద్ర మాజీ మంత్రి శ్రీమతి డా.కిల్లి. కృపారాణి,అనంతరం దేశానికి చేసిన సేవలను,తీసుకువచ్చిన సంస్కరణలు కొనియాడారు, రాష్ట్ర పి.సి.సి ప్రధాన కార్యదర్శి డా.కిల్లి.రామ్మోహనరావు, చౌదరి. సతీష్ మరియు మండల,పట్టణ,బ్లాక్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నేతలు,పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



***విశాఖ జిల్లా కోర్టులో ఖాదీ బ్లేడ్ తో గొంతు కోసుకుని ఆత్మహత్య పాల్పడడు. కోర్టు ఆదేశాలు మేరకు చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు.రాజన్న అప్పలనాయుడు అనే ముద్దాయి పలు కేసుల్లో కీలక ముద్దాయి కావడంతో ఈరోజు ఓ కేసు విషయంలో కోర్టు జార్జ్ మెంట్ ఇచ్చింది.జార్జ్ మెంట్ ఇవ్వడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య కు పాల్పడ్డాడని పోలీసులు చెబుతునట్లు సమాచారం.***

# గీతం బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక




సాగర్‌నగర్ : చెన్నైలో ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరుకు జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయం పురుషుల బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

**గీతం జట్టు సభ్యులు:**

జట్టు కెప్టెన్‌గా ఆర్. రోహన్‌వర్మ్ ఎంపిక కాగా జట్టు సభ్యులుగా ఎన్.యశ్వంత్ తేజ, ఎల్.సతీష్ కుమార్, ఎన్.రవితేజ, కె.అనురాగ్ వ్యవహరిస్తారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి తెలిపారు.

## జివిఎంసి గ్రీవెన్సుకు 151 పిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 151 ఫిర్యాదులు అందాయి. జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 151 పిర్యా దులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 26 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 31, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి 6, ఐదవ జోన్‌కు సంబంధించి 73, ఆరవ జోన్‌కు సంబంధించి 12, భీమిలి జోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదు లందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 11, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 12, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 77, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) కు సంబంధించి రెండు, యుసిడి విభాగానికి సంబంధించి 11, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 21, ఇతరులకు సంబంధించి 16 పిర్యాదులు అందాయి.

## డయల్ యువర్ కమిషనర్‌కు 19 ఫిర్యాదులు

విశాఖపట్నం, :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 19 ఫిర్యాదులు అందాయి. వ్యయపరిశీలకులు వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఐదు, రెండవ జోన్‌కు సంబంధించి మూడు, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవజోన్‌కు సంబంధించి ఆరు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# పేటలో ముమ్మరంగా జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు



అనకాపల్లి : పట్టణంలో విజయ రామరాజుపేట రామాలయం వద్ద 33 వ వార్డు లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాద్యాక్షులు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదలు పార్టి అని పేద లు అందరికీ తిండి. , గుడ్డ ,గూడు ,అందించడమే తెలుగుదేశం పార్టీ లక్షమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టన నాయకులు. పలక సత్యనారాయణ,33 వ వార్డు ప్రెసిడెంటు దాడి జగన్ , బొబ్బిలి. సురేష్, గోల్డెవాసు మరియు వార్డు కార్య కర్తలు పాల్గున్నారు.

## ఏటికొప్పాకలో జనబాట ప్రారంభించిన సుందరపు

యలమంచిలి : జనసేనపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జనబాట కార్యక్రమం యలమంచిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు సుందరపు విజయకుమార్ ఏటికొప్పాక నుంచి సోమవారం ప్రారంభించారు. మందుగా ఆ గ్రామదేవత అయిన బండి మాంబ అమ్మవారిని దర్శించుకొని ఈ జనబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుస్థిరమైన పరిపాలన అందించేందుకు జనసేన పార్టీ ప్రజల ముందుకు వస్తుందన్నారు. ప్రజలందరు తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నం బాబ్జి, లవుడు లోవరాజు, శెట్టి చిరంజీవి, అనపర్తి రాజు, రేఖా రాజు, సురేష్, రాజాన నాయుడు పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### తీవ్రరూపమౌతున్న తగాదా!

మోదీ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకుంటున్న తగాద తీవ్రరూపం దాల్చింది. రాజకీయ విభేదాల పరిధిని దాటి రాజ్యాంగపరమైన చట్టాల ఆసరాతో ఆధిపత్య పోరుగా మారింది. ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) తమ రాష్ట్రంలో సోదాలు, దర్యాప్తులను అడ్డుకునే తీవ్ర చర్యలకు చంద్రబాబు దిగటం ప్రమాదకర పరిణామం. అవినీతి నిరోధక చట్టం-1988, ఐపీసీలోని కొన్ని సెక్షన్లు, కేంద్ర చట్టాల్లోని 63కు పైగా ఉన్న వివిధ సెక్షన్లను అడ్డం పెట్టుకొని ఆంధ్రప్రదేశ్‌లో సీబీఐ ఎలాంటి దర్యాప్తులు, సోదాలు చేయరాదని నిర్ణయించటం దుస్సాహసమే. ఇది రానురాను ఎలాంటి విపత్కర పరిణామాలకు దారితీస్తుందోనన్న ఆందోళనలు కూడా వ్యక్తమవటం సహజం. నరేంద్ర మోదీతో ఏర్పడిన రాజకీయ భేదాభిప్రాయాల కారణంగానే ఈ మధ్యకాలంలో చంద్రబాబు మోదీపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడుతున్నారు. ఇది సాధారణ రాజకీయ వైరుధ్యంగానే అందరూ భావించారు. కానీ అది శృతిమించి రాజ్యాంగసంస్థల పనిని నిలువరించేదాకా పోవటం ఆహ్వానించదగ్గ పరిణామం కాదు. ఈ మధ్యకాలంలో ఏపీలో కొందరి ఇండ్లపై సీబీఐ అధికారులు విస్తృత సోదాలు చేశారు. అవినీతి కార్యకలాపాలు, లెక్కకు మించిన ఆస్తుల కేసులో దర్యాప్తులో భాగంగా ఆయా వ్యక్తుల ఇండ్లల్లో సోదాలు నిర్వహించటం సాధారణమేనని కేంద్ర దర్యాప్తు సంస్థ వర్గాలు చెప్పుకున్నా యి. సోదాలకు గురైన వారిలో టీడీపీ నేతలు, వారి అనుంగు వ్యాపార సంస్థలు ఉండటంతో చంద్రబాబు కేంద్రంపై గుర్రుగా ఉండటం సహజమే. అయితే ఈ సోదాలు, దాడులు కేవలం కక్షపూరితంగా వేధింపుల్లో భాగంగా చేసినవేనని, కేంద్రాన్ని విభేదిస్తున్నందుకే మమ్మలను భయభ్రాంతులను చేసేందుకే కేంద్రం ఇదంతా చేస్తున్నదని ఆరోపించారు. అయితే కేంద్రం ఆధీనంలోని రాజ్యాంగబద్ధ సంస్థల పనితీరును నిలువరించటం ఎంతవరకు సబబు అన్నది ఇవ్వాళ చర్చనీయాంశం. దేశంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల విషయంలో దశాబ్దాలుగా చర్చలు సాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం రాష్ట్ర రాజకీయాలను వెనుక నుంచి నియంత్రిస్తున్నదనే ఆరోపణలు బలంగానే ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ ఆసరాతో దేశంలో రాష్ట్రపతి పాలన విధించిన ఉదంతాలున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ వ్యవస్థనే రద్దుచేయాలన్న డిమాండ్ కూడా పుట్టుకు వచ్చింది. ముఖ్యంగా నిధుల కేటాయింపులో, అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు లో కేంద్రం దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమ ను ప్రదర్శిస్తున్నదనే వాదనలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే ఇలాంటి విధానపరమైన విషయాలు, వివాదాల పరిష్కారం కోసం కేంద్రరాష్ట్ర సంబంధాలపై అనేక కమిషన్లు ఏర్పాటయ్యాయి. ఈ కమిషన్లు ఎన్నో కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై విలువైన సూచనలు చేశాయి.1977లో ఏర్పాటు చేసిన పశ్చిమ్ బంగ మెమొరాండం అయితే కేం ద్రం అన్న పదం స్థానే సమాఖ్య పదాన్ని చేర్చాల ని సిఫారసు చేసింది. కమిషన్‌లన్నింటిలో సర్కారియా కమిషన్, పూంఛీ కమిషన్‌లు చేసిన సిఫారసులు తలమానికమైనవిగా రాజ్యాంగ నిపుణులు కూడా భావిస్తారు. కానీ ఇప్పటిదాకా కేంద్రంలో అధికారం చేపట్టిన పాలకులంతా కేంద్రంలో గుత్తాధికారం ఉండేట్లుగానే వ్యవహరించిన దాఖలాలున్నాయి. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నరోజుల్లో కేంద్ర రాష్ట్ర సంబంధాల పై తీవ్రంగా మాట్లాడిన నరేంద్ర మోదీ, తాను ప్రధాని అయిన తర్వాత పాతదారే ఎంచుకోవ టం విశేషం. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం-1946 ప్రకారం కేంద్రం సీబీఐని ఏర్పాటు చేసింది. దీనిప్రకారం ఢిల్లీ భూ భాగం పరిధిలోనే సీబీఐ పనిచేయటానికి అవకాశమున్నది. ఢిల్లీ బయట ఏ రాష్ట్రంలోనైనా దర్యాప్తు, సోదాలు చేయాలంటే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ భూ భాగం పరిధిలో దర్యాప్తునకు వీలు కల్పిస్తూ సాధారణ సమ్మతి తెలుపుతూ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఇలాంటి సాధారణ సమ్మతి నోటిఫికేషన్ గత ఆగస్టు దాకా ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం విడుదల చేసింది. ఆ తర్వాతి కాలంలో కేంద్రంతో చంద్రబాబుకు చెడింది. ఆ తర్వాత కాలంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కొన్ని సంస్థలపై ఐటీ సోదాలు జరిగాయి. దీంతో చంద్రబాబు ప్రభుత్వం సీబీఐని నిలువరించే పనికి శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే సీబీఐలో అంతర్గత, ఆధిపత్య పోరు, అవినీతి ఆరోపణలు వెలుగుచూశాయి. బాబుకు కలిసి వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని ఓ సీనియర్ న్యాయవాది సీబీఐ ప్రతిష్ట దెబ్బతిన్నదన్నారు.

## జగన్‌ను కలిసిన లక్ష్మికాంత్



నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి నాయకులు, విశాఖపట్నం జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ పి.లక్ష్మికాంత్ సోమవారం వైసిపి అధినేత జగన్మోహనరెడ్డిని విజయనగరం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం సీతారాంపురం దగ్గర కలిశారు. జగన్ ప్రజాసంకల్పయాత్ర 300 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జగన్‌ని కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల జగన్‌పై చేసిన హత్యాయత్నం జరిగిన అంశంపై, ఆరోగ్యం గురించి మాట్లాడారు. జగన్ ప్రజాసంకల్పయాత్ర 300 రోజులు చేయడం ఒక గొప్ప శుభపరిణామమని, అధినేతకు మరింత శక్తి, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని పుష్పగుచ్ఛం అందజేశారు. నర్సీపట్నం నియోజకవర్గం నుంచి వచ్చిన లక్ష్మికాంత్‌కు జగన్ వైద్యవిభాగం కమిటీపైనా, పార్టీ నవరత్నాలపై ప్రజలకు వివరించాలని జగన్ సూచించారు.

# స్థానికేతరులను నమ్మొద్దు

## - సంక్షేమం అంటే ఏమిటో చూపిస్తాం
## - జనసేన నాయకుడు సీతారాం



అనకాపల్లి : జనసేన పార్టీ అధికారంలోకి వస్తే అసలు సంక్షేమం అంటే ఏమిటో ప్రజలకు చూపిస్తామని నియోజకవర్గ జనసేన నాయకులు కొణతాల సీతారాం అన్నారు. ఆదివారం స్థానిక గవరపాలెం సంతోషిమాత గుడి వద్ద జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు ప్రజలను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ నుంచో ఇక్కడకు వచ్చి పోటీ చేస్తున్న వారు గెలిచే వరకు వినయం నటించి, గెలిచిన తర్వాత, ప్రజలకు వెన్ను పోటు పొడిచి పారిపోతున్నారని దుయ్యబట్టారు. అనకాపల్లి ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఒక స్థానికుడిగా అది ఓర్వలేకనే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 12 బస్సులు, 15 కార్లు, 200 ద్విచక్రవాహనాలమీద, సుమారు రెండు వేల మంది కార్యకర్తలతో కలిసి విశాఖ గురజాడ కళాక్షేత్రంలో జరిగిన జనసేన శంఖారావం కార్యక్రమానికి తరలి వెళ్లారు. ముందుగా సీతారాం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, వెల్లంకి గోవిందు, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, షేక్ ఉమర్, జ్యోతుల గణేష్, ఐ. నాయుడు, నిమ్మదల సురేష్ రంగా, సురభి హరీష్, అమరపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సేవను మించిన సంతృప్తి లేదు

## జనసేన నాయకుడు సీతారాం



అనకాపల్లి ......ప్రజలకు సేవ చేయడానికి మించిన సంత ృప్తి మరొకటి లేదని జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అన్నారు. సోమవారం పట్టణంలోని కుంచావారి గౌరీ పరమేశ్వర ఆలయం వద్ద, శారదా నది ఒడ్డున ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమలను ఆయన ప్రారంభించారు. అలాగే వాటి నిర్వహణకు అవసరమైన సామాగ్రిని కూడా ఆయన సొంత నిధులతో సమకూర్చారు. ఇరు ఆలయాల వద్ద అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి సీతారాం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా వేచలం గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవానికి కూడా సీతారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, దాడి బుజ్జి, మళ్ల రాజా, జ్యోతుల గణేష్, ఐ. నాయుడు, సురభి హరీష్, వెల్లంకి గోవిందు మూర్తి, తదితరులు పాల్గొన్నారు..

# గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ



విశాఖపట్నం : సోమవారం ఉదయం 10 :00 గంటలకు 37 వార్డ్ పరిధి లో గల ఇందిరానగర్-1 లో గల అంగన్వాడీ కేంద్రాన్ని 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ శ్రీ గంకల అప్పారావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో గంకల అప్పారావు మాట్లాడుతూ రక్త హీనత గల గర్భిణీ,బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం వారు అందజేస్తున్న పౌష్టికాహారం ను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని దీని ముఖ్యఉద్దేశం రక్త హీనతతో బాదపడాకుండా ఆరోగ్యాన్ని సరిచేసుకోవాలని మంచి ఉద్దేశం తో ఈ పౌష్టికాహారం లో భాగంగా అందజేస్తున్న సరుకులు బలసంజీవిని, ఖర్జురం, రాగి పిండి, వేరుశెనగ చెక్కిలు ఇస్తున్నారని దీనిని ఉపయోగించుకోవలసిన భాద్యత మనమీదే ఉందని తెలియజేసి వాటిని అందజేశారు. ఇంకా ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం వారు అందజేస్తున్న సంక్షేమపథకాలు తెలియజేస్తూ తిరిగి మరళ మన ప్రియతమ నాయకుడు శ్రీ నారాచంద్ర బాబునాయుడు నాయకత్వానికి నాందిపలకలని తెలియ జేసారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ కట్టవెంక టలక్ష్మి ,అంగన్వాడీ ఆయమ్మ , బాలింతలు ,గర్భిణీలు, కిశోర బాలికలు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



*వైయస్సార్ సీపీ దక్షణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టరు పీవీ రమణమూర్తి ఆద్వర్యంలో ఈరోజు 29 వ వార్డు లో మనోరమ సినిమా హాలు జంక్షను నుండి ఆదిశక్తి అమ్మవారి ఆర్చి , నేతాజి నగర్, కొబ్బరి తోట తదితర ప్రాంతాల్లో కావాలి జగన్ రావాలి జగన్ కార్యక్రమం జరగింది . ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ, గరికన గౌరి,పద్మావతి,లండ రమణ మరియు నియోజకవర్గ పరిధిలోని అన్ని అనుబంధా సంఘాల నాయకులు పాల్గొన్నారు.*

# అందరికీ సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే పంచకర్ల



యలమంచిలి : పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తెలుగుదేశం పార్టీ ఉద్దేశమని శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక గుర్రవప్ప కళ్యాణ మండపంలో యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల లబ్ధిదారులకు రేషన్‌కార్డులు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అన్ని విధాలా సంక్షేమ పథకాలు అందించి, శతశాతం అభివృద్ధికి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్‌రాజు, ఆత్మా ఛైర్మన్ కె. విజయబాబు, ఆడారి శ్రీదర్, మళ్ల కొండబాబు, కౌన్సిలర్లు, బొడ్డేడ చంద్రరావు, యల్లపు గోపి, వెలుగు ప్రతినిధి లలిత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లైన్‌కొత్తూరులో వైఎస్సార్ సీపీ ప్రచారం



యలమంచిలి : మండలంలో సోమవారం లైనుకొత్తూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ గడపగడపకి నవరత్నాల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ నాయకులు యూవి. రమణమూర్తిరాజు (కన్నబాబు) పాదయాత్ర నిర్వహించారు. జగన్‌కు ముఖ్యమంత్రిని చేస్తే అందరికి చేతినిండా పని ఉంటుందని, ప్రతీ ఒక్కరు వైఎస్సార్ సీపీని బలపరచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బొద్దపు యర్రయ్యదొర, బోదేపు గోవింద్, రాజాన శేషు, బెజవాడ నాగేశ్వరరావు, దూళి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పశ్చిమ నియోజకవర్గ 67వ వార్డులో నిర్వహించిన రావాలి జగన్ కావలి జగన్‌కార్యక్రమంలో భాగంగా గడప గడప కి నవరత్నాలు కార్యక్రమం నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ నాయకులతో కలిసి సభను ఉద్దేశించి మాట్లాడుతున్న విశాఖ నగర YSRCP అధ్యక్షులు మీ డాక్టర్ విజయప్రసాద్ మళ్ళ మజీ MLA విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త.

# కెమెరా సృష్టికర్త లూయిస్‌కు నివాళి



విశాఖపట్నం: కెమెరాను కనుగొన్న 'లూయిస్ డాగురీ' జయంతిని ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతంపేటలో ఆదిలక్ష్మీ ఫొటో స్టూడియో, మురళీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగు లూయిస్ చిత్రపటానికి పూలమాల లతో నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్య క్షుడు ఎం. గిరిగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఫొటోగ్రాఫర్‌కు కెమెరా సృష్టికర్త లూయిస్ ఆరాధ్య దైవమన్నారు. విశాఖపట్నం ఫొటోగ్రాఫర్స్‌కు నూతన సాంకేతిక విధానాలపై త్వరలో వర్క్‌షాప్ నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్ర సంఘం నుంచి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమాల్లో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవీ ఆనందరావు, ఉపాధ్యక్షుడు జి గోవిందరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి రాయల్ ప్రసాద్, సభ్యులు ప్రవీణ్, రఘు, కృష్ణ, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో నమోదైతేనే ప్రభుత్వ పథకాలు

రోలుగుంట : మండలంలో ప్రజాసాధికార సర్వే జరిగినప్పుడు చాలా మంది పేర్లు నమోదు చేసుకోలేదని, సర్వేలో నమోదు కాకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులవుతారని తహశీల్దార్ జాన్సన్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చిన్నారుల పేర్లు కూడా సర్వేలో నమోదు చేయాలని చెప్పారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## బాలరత్న అవార్డు గ్రహీతలు

విజయనగరం: ప్రసిద్ధ నర్తకి నర్తన శాల భరతనాట్య, కూచిపూడి, జానపద నృత్య కేంద్రం ప్రిన్సిపాల్, డాక్టర్ రాధికారాణి శిష్యులు కుందన, మేఘన, పల్లవి, ప్రణతి, హరిప్రియ, శ్రీమిత్రలకు బాలతేజం అవార్డు మరియు బంగారుపతకాలు శిఖరం ఆర్ట్ థియేటర్ ద్వారా సాధించారని ఆమె తెలిపారు.

త్యాగరాజ గాన సభ(హైదరాబాద్)లో ఈఅవార్డును ప్రదానం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీమయూర్ బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంధాలయంలో ఆకట్టుకున్న పాటల పోటీలు

నర్సీపట్నం : 51వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. మహిళా దినోత్సవ సదస్సును ప్రారంభించారు. వారోత్సవాల్లో భాగంగా బాలికల సీనియర్, జూనియర్ విభాగాల్లో పాటల పోటీలు నిర్వహించారు. విజేతలైన ఎస్.కె.బషీరమ్మ, ఎన్.లితిక, ఆర్.నందిని, సిహెచ్.సౌజన్య, జి.హారిక, ఎ.వరలక్ష్మిలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ శాఖాధికారి నూకరాజు, ఉపాధ్యాయులు సరోజిని, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగంపై మహిళలకు అవగాహన

రోలుగుంట : గ్యాస్ వినియోగంపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం హెచ్పి గ్యాస్ సిబ్బంది డి.బుచ్చిరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రోలుగుంట బిసి కాలనీలో మహిళలకు గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గ్యాస్ వాడకంపై జాగ్రత్తగా ఉండాలన్నారు.

# చోడవరంలో బందు పాక్షికం...

### - మైనర్ బాలిక హత్యోదంతంపై పెద్ద ఎత్తున నిరశన

చోడవరం : చోడవరంలో ఈ నెల 7న అత్యతం నాటకీయంగా సంభవించిన ఇంటర్ చదువుతున్న ఓ మైనర్ బాలిక (పిల్లల పద్మావతి) మానభంగం, ఆపై పెట్రోలు పోసి తగులబెట్టిన సంఘటనలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, నిర్భయ చట్టంతో నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని సి.పి.ఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేసారు. సిపిఎం, సి.పి.ఐ, మహిళా సమాఖ్య, రాజకీయ ప్రతిపక్షాలు కలిపి సోమవారం బందు నిర్వహించారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ పట్టణంలో బందు పాక్షికంగా జరిగింది. ఈ సందర్భంగా నిరశనకారులు ప్రభుత్వ పాఠశాలను మూసివేసి బందుకు సహకరించవలసిందిగా కోరుతున్న సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. బందు జరగకుండా పట్టణంలో పోలీసులు ముందస్తుగా 144 సెక్షను విధించారు. బందు జరగకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాన్ని నిరశిస్తూ అఖిలపక్షాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా నిర్భయ చట్టం ప్రయోగించాలని ఐద్వా జిల్లా సంఘ నాయకురాలు ప్రభావతి డిమాండ్ చేసారు. చట్టాల్లో మార్పులు కారణంగా యువత పెడత్రోవ పడుతోందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా నిరశనలో పాల్గొన్న వైసిపి చోడవరం నియోజకవర్గ సమన్వయ కర్త కరణం ధర్మశ్రీ కోరారు. ఈ సందర్భంగా తహశీల్దారుకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ పట్టణ కార్యదర్శి నేమాల హరి, ఉప కార్యదర్శి ఆబోతుల శ్రీను, వైసీపి నేతలు మారిశెట్టి శ్రీకాంత్, ఏడువాక సత్యారావు, పల్లా నర్సింగరావు, పినబోయిన అప్పారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


వైసీపి, ప్రజా సంఘాల నాయకులతో ఘర్షణ పడుతున్న పోలీసులు

### ప్రజా సమస్యల పరిష్కారంలో

## అలుపెరగకుండా శ్రమిస్తున్నాం : ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : ప్రజా సమస్యల పరిష్కారంలో అలుపెరగకుండా శ్రమిస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. విశాఖ దక్షిణం, 15వవార్డు, అశోక్‌నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు.

ప్రజల నుంచి 47 ఫోన్ కాల్స్ వచ్చాయి. తాగునీటి సరఫరా వేళలు మార్చాలని వన్‌టౌన్ మహిళలు ఫోన్ చేశారు. యూజీడీ మురుగుతో ఇబ్బందులు పడు తున్నామని జగదాంబ సెంటర్ నుంచి పలువురు ఫోన్ చేశారు.

రోడ్లు తవ్వేసి వదిలేశారని, ఇబ్బందులు పడుతున్నామని, 24వవార్డు నుంచి సీనియర్ సిటిజన్ ఫోన్ చేశారు. అన్ని ఫోన్లకు ఆయన ఓపిగ్గా సమాధానం ఆదేశించారు. 26వవార్డులో రోడ్లు, డ్రైన్లు ఆధునీ కరిస్తున్నట్లు తెలిపారు. భూగర్భ విద్యుత్ పనులు జరుగు తున్నందున ప్రజా రాకపోకలకు స్వల్ప ఇబ్బందులు వస్తున్నాయని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సత్య నారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ల నమోదు ప్రక్రియ

## ఈనెల 30వతేదీ నాటికి పూర్తి అయ్యేలా చర్యలు వేగవంతం



**ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన**

విశాఖపట్నం : ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి క్లైమ్స్ మరియు అబ్జెక్షన్లు ఈనెల 30వతేదీ నాటికి పూర్తి అవ్వాల్సి ఉన్నదని కావున నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వేగవంతం చేయాల్సిందిగా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల నమోదు స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్షించారు. స్వీప్‌కు సంబంధించి ఫారమ్‌లో 18-21 సంవత్సరాల వయస్సు వారిక కొత్తగా ఓటర్ల నమోదును అధిక సంఖ్యలో నమోదు చేయాలని దీనిమీద అధిక ప్రాధాన్యత ఇచ్చి నియోజక వర్గాలలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నా క్లైమ్స్ మరియు అబ్జెక్షన్లకు సంబంధించి 1,63,944 దరఖాస్తులకు 32,550 మాత్రమే తక్కువ మొత్తంలో డిస్పోజ్ అయ్యాయని, మిగిలినవి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఫారమ్ 6 అప్‌లోడ్ చేయడానికి సంబంధించి ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందని కావున త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జెసి2. డా.సిరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యార్ధి సంగీత వారోత్సవం



విశాఖపట్నం: ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ సంగీతం నేర్చుకోవాలని ఎం.ఎస్.ఎన్.మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాభారతి ఆడిటోరియం వద్ద అయిదవ వార్షికోత్సవం సందర్భంగా విద్యాడారి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ వేడుకల్లో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగు సాంస్కృతి, సంగీతం మరింత పెరగాలని కోరారు. ఇలాంటి పాఠశాలలు నెలకొల్పడంతో విద్యార్థుల్లో మెరుగైన సంగీత, సాంస్కృతికను మెరుగు పరచు కోవాలన్నారు. ముఖ్య అతిథులు డాక్టర్ పంటల రామ సంగీతంతో పాటు విద్యాడారి స్కూల్ మ్యూజిక్ ప్రిన్సిపల్ ఇవాతురి జగదాంబ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఆర్.వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అద్భుతమైన, మంత్రముగ్దులను ప్రదర్శించారు. ఆడిటోరియం పూర్తిగా ప్రేక్షకులతో నిండిపోయింది. పిల్లల పనితీరు అద్భుతంగా, అద్భుతమైనదిగా ఉండటంతో ఈ కార్యక్రమానికి హాజరైన వ్యక్తులు కచేరీ అంతటా ఆనందకరమైన స్థితిలో ఉన్నారు.

### మహిళల బలహీన వర్గాలకు

## సహకార వ్యవస్థ తోడ్పాటుపై అవగాహన కల్పించండి : కె.రామకృష్ణ



సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న జాగృతి కార్యాలయంలో సోమవారం కె.రామకృష్ణ అధ్యక్షతన 65వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా మహిళలు, యువత, బలహీన వర్గాలకు సహకార వ్యవస్థ తోడ్పాటుపై సొసైటీ ప్రతి నిధులు మరియు పాలకవర్గ సభ్యులతో అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా సహకార విద్యా విభాగ అధికారి జి.సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావంచి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చిన్న మహిళా పొదుపు సంఘంగా జాగృతి సొసైటీ సహకార సూత్రాలకనుగుణంగా జాగృతి ఎదిగిందన్నారు.

అనంతరం అమృత ఫలరైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా రైతులు ఉత్పత్తి చేసే కూరగాలయ విక్రయ కేంద్రాన్ని కార్యాలయం వద్ద ప్రారంభించారు.

త్వరలో విశాఖలో విక్రయ కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

### రక్త హీనత గల గర్భిణీ, బాలింతలకు

## రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు**



విశాఖపట్నం : రక్త హీనత తో బాధపడుతున్న గర్భిణీ,బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారం క్రింద అందిస్తున్న బాలసంజీవిని కిట్ లను గర్భిణీ,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి 37 వ వార్డు అధ్యక్షుడు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు పెర్కొన్నారు .

ఈమేరకు ఇందిరానగర్-1 వద్ద అంగన్వాడీ కేంద్రంలో రక్త హీనత గల గర్భిణీ,బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన బాలసంజీవిని కిట్ లను గర్భిణీ,బాలింతలకు సోమవారం ఉదయం ఆయన అందజేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ రక్త హీనతతో బాధపడాకుండా ఆరో గ్యాన్ని సరిచేసు కోవాలన్న మంచి ఉద్దేశం తో గర్భిణీ,బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్న లక్షంతో బాల సంజీవిని పేరుతో ఖర్జురం, రాగి పిండి ,వేరుశెనగ చెక్కిలు ఇస్తున్నారని గుర్తు చేశారు. అదేవిదంగా పెద్ద మద్య తరగతి ప్రజల లకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త కట్టవెంకటలక్ష్మి బాలింతలు ,గర్భిణీలు , పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు ,టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతలో ప్రతిభ కనబర్చిన సాహితికి సన్మానం



రావికమతం : ఈతలో ప్రతిభ కనపరిచి, వివిధ జలాసనాలు వేస్తున్న కలగర్ల సాహితి అనే విద్యార్థిని ఇటీవల రేవుపోలవరంలో సముద్రతీరంలో ఇద్దరు చిన్నారులను రక్షించి సాహస బాలికగా పలువురి ప్రశంసలు పొందింది. ఇందుకు గాను వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారు సాహితిని ఘనంగా సన్మానించారు. ఆదివారం విశాఖ వుడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగిన డిస్ట్రిక్ కాన్ఫరెన్స్‌లో ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ, వికాస నిపుణుడు అయిన గంపా నాగేశ్వరరావు కలగర్ల సాహితిని ప్రశంసించి సన్మానం చేశారు. స్విమ్మింగ్‌లో మరెన్ని మెళుకువలు నేర్చుకొని గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో సాహితి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వాసవీ క్లబ్ సభ్యులు కూడా సాహితిని అభినందించారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**
**I.A. 274/17 and O.S.80/2017**

**Between:**
**Sri.K.Satyanarayana ...Petitioner/Plaintiff**
**And**
**1.Smt.Jeeri Srividya**
**2.Sri.Jeeri Harsha Vardhan ...Respondents/Defendants**
**To**
**1.Smt.Jeeri Srividya, W/o.Late Suresh Kumar, aged about 42 years, Hindu, House wife, R/o BlockNo.20, Type- II, TF-7, Rajeev Gruhakalpa, YSR Nagar, Kommadi Jun., Madhurawada, Visakhapatnam-48.**
**2.Jeeri Harsha Vardhan, S/o.Late Suresh Kumar, aged about 23 years, Hindu, Private employee, R/o Block No.20, Type-II, TF-7, Rajeev Gruhakalpa, YSR Nagar, Kommadi Jun., Madhurawada, Visakhapatnam-48.**

**NOTICE**

Please take notice that the plaintiff filed the above mentioned suit in O.S.80/2017 before the above court for the recovery of the amount due under the suit promissory note jointly executed by both the defendants and also filed I.A.274/2017 for attachment of their house in the above said I.A. and it is stood posted to **12-12-2018**. You are here by required to attend the said Honourable Court on **12-12-2018 at 10.30 A.M.** in person or through your advocate. If you fail to do so, the matter will be decided in your absence.

Visakhapatnam
Dt.19-11-2018

**K.Khageswara Rao, B.A., B.L.,**
**Advocate & Notary**
**D.No.7-24/9/2, Flat No.102,**
**Vaishno Vasudha Apartments,**
**Towards Revellapalem Road,**
**Madhurawada,**
**Visakhapatnam.**
**Cell No:9247393393**

**IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.439/2018 in O.S.235/2018**

**Between:**
**D.Sudhakar & another ...Petitioner/Plaintiffs**
**And:**
**D.Sambasiva Rao & others ...Respondent/Defendants**
**To**
**R3: Meesala Seethamma @ Sattemma, Wife of M.Appanna, D.No.2-5-105, M.V.P.Colony, Visakhapatnam.**
**R4: Yerramsetti Subbalakshmi, Wife of Y.Appa Rao, D.No.4-62, Near Ramalayam, Ward No.70, Vepagunta, Visakhapatnam.**
**R14: Seeram Vijaya Prasad, Son of Anthony, D.No.34-9-30, Rasa Veedhi, Gnanapuram, Visakhapatnam - 530 004.**
**R15: Yandrapu Vinay Kumar, Son of Y.Anthony, -Rest do-**
**R16: Kalempudi China Anthony, Son of K.Rayappa, -Rest do-**
**R17: Yandrapu Ratna Kumar, Son of Y.Mariadas. -Rest do-**
**R18: Yandrapu Joseph, Son of Y.Mariadas, -Rest do-**
**R19: Yandrapu Kishore Kumar, Son of Y.Mariadas, -Rest do-**
**R29: Rambha Satyam Naidu, Son of Suryanarayana, -Rest do-**

**NOTICE**

Please take notices in the above I.A., in the above suit filed by the Petitioner/Plaintiffs against you and other respondents/defendants, restraining the defendants from alienating the plaint schedule properties, pending disposal of the suit. That Notices have not been served on you in ordinary way and that the honourable Court was pleased to order notices by substituted service by way of paper publication. The said I.A., stands posted on **11.12.2018** for your appearance. You are therefore hereby called upon to appear either in person of through a duly instructed counsel, before the honourable court on **11.12.2018 by 10:30 a.m.,** failing which the suit wil be decided in your absence as exparte.

**(BY ORDER OF THE COURT)**

**V.V.RAVI PRASAD,**
**J.V.RAMA KRISHNA,**
**Advocates,**
**# 45-58-14/1, Ground Floor,**
**Narasimha Nagar, Visakhapatnam-24.**
**Mobile No.9848666941**

**IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.235/2018**

**Between:**
**D.Sudhakar & another ...Plaintiffs**
**And:**
**D.Sambasiva Rao & others ...Defendants**
**To**
**D3: Meesala Seethamma @ Sattemma, Wife of M.Appanna, D.No.2-5-105, M.V.P.Colony, Visakhapatnam.**
**D4: Yerramsetti Subbalakshmi, Wife of Y.Appa Rao, D.No.4-62, Near Ramalayam, Ward No.70, Vepagunta, Visakhapatnam.**
**D14: Seeram Vijaya Prasad, Son of Anthony, D.No.34-9-30, Rasa Veedhi, Gnanapuram, Visakhapatnam - 530 004.**
**D15: Yandrapu Vinay Kumar, Son of Y.Anthony, -Rest do-**
**D16: Kalempudi China Anthony, Son of K.Rayappa, -Rest do-**
**D17: Yandrapu Ratna Kumar, Son of Y.Mariadas. -Rest do-**
**D18: Yandrapu Joseph, Son of Y.Mariadas, -Rest do-**
**D19: Yandrapu Kishore Kumar, Son of Y.Mariadas, -Rest do-**
**D29: Rambha Satyam Naidu, Son of Suryanarayana, -Rest do-**

**SUIT SUMMONS**

Please take summons in the above suit filed by the plaintiffs against you and other defendants for partition of plaint schedule properties and for other reliefs. That Summons have not been served on you in ordinary way and that the honourable court was pleased to order summons by substituted service by way of paper publication. The said suit stands posted on **11.12.2018** for your appearance. You are therefore hereby called upon to appear either in person or through a duly instructed counsel, before the honourable court on **11.12.2018 by 10.30 a.m.,** failing which the suit will be decided in your absence as exparte.

**(BY ORDER OF THE COURT)**

**V.V.RAVI PRASAD,**
**J.V.RAMA KRISHNA,**
**Advocates,**
**# 45-58-14/1, Ground Floor,**
**Narasimha Nagar, Visakhapatnam-24.**
**Mobile No.9848666941**

# భక్తజన సాంద్రమైన రత్నగిరి



అన్నవరం:తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధిలో కార్తీకమాసము రెండవ సోమవారం ఏకాదశి పర్వదినం కావడంతో సత్యదేవుని సన్నిధి భక్తజన సంద్రంగా మారింది. భక్తులు ఆదివారం రాత్రి నండే రత్నగిరికి తండోపతండాలుగా భక్తులు వచ్చి చేరుకొన్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం అధికారులు ఆదివారం రాత్రి 10 గం.ల నుండే వ్రతం టిక్కెట్లు అందుబాటులో ఉంచి తెల్లవారుజామున ఒంటి గంట నుండే వ్రతాలు మొదలు పెట్టి రెండు గంటల నుండి స్వామివారి సర్వదర్శనాలు ప్రారంభించారు.మహిళలు కార్తీక ఏకాదశి కావడంతో రావిచెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించి రావిచెట్టుకు ప్రదక్షిణ గావించారు. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు శ్రీ స్వామివారి అంతరాలయ దర్శనం నిలుపుదలచేసి కేవలం శ్రీఘ్రదర్శనం మాత్రమే కల్పించారు.భక్తులకు శ్రీ సత్యదేవ నిత్య అన్నదాన పథకం ద్వారా పులిహోర, దద్దోజనం ప్రసాదాన్ని పంపిణీ చేసారు.అలాగే స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వెళ్లే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లుతో పాటుగా మంచినీటిని సరఫరా చేసారు.శ్రీ స్వామివారి వ్రతాలు 15,459,కళ్యాణాలు 74 అయ్యాయి.శ్రీ స్వామివార్ని భక్తులు లక్ష పైగా దర్శించారు.

# మండలంలో జోరుగా జూదాలు

తాళ్ళరేవు: తాళ్ళరేవు మండలంలో పలు ప్రాంతాలలో జోరుగా జూదాలు (పేకాట) జరుగుతున్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కోరంగి పంచాయతీ పరిధిలో కోరంగి పోలీసుస్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో చినబొడ్డు వెంకటయ్యపాలెం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెనక ఉన్న మంచినీటి చెరువుల వద్ద పిచ్చిమొక్కల మధ్య స్థావరం ఏర్పాటుచేసుకుని విద్యుత్ కాంతుల మధ్య చుట్టు దోమతెరలు వేసుకొని రాత్రులు పెకాట అడుతున్నారని రోజుకు 40 మంది ఇతర ప్రాంతాలనుండి తరలివస్తున్నారని ఆరోపించారు. లక్షాధి రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపించాంరు. ఆలాగే యానాం ద్రాక్షారం రోడ్డు మార్గంలో ఒక రెస్టారెంట్‌లో ఇతర ప్రాంతాల నుండి తరలివచ్చి జూదం ఆడుతున్నారని ఇది పోలీసుల కనుసన్నల్లో జరగుతున్నాయిని నెలకు సుమారు రూ. 3 లక్షలు పోలీసులకు చెల్లిస్తున్నారని ఆ ప్రాంత వాసులు ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోగ ఏమీ జరగడంలేదని వాదనకు దిగుతున్నారని ఆరోపించారు. నెలల తరబడి ఈ వ్యవహారం సాగుతున్నా వారిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. ఇదే పరిస్థితులు పలు ప్రాంతాలలో జరుగుతున్నాయని వీటిని అరికట్లేందుకు జిల్లా ఎస్‌పి విశాల్ గున్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులకు కావలస్తే వీడియోలు, ఫోటోలు కూడా పంపగలమని వారు సూచించారు.

# 21న ముస్లీంల మహాశాంతి యాత్ర

విశాఖపట్నం: ముస్లీం మత గురువు మమమ్మద్ సల్లెల్లాహు 1447వ జన్మదినాన్ని పురస్కరించుకుని జషన్ - ఎ- ఈద్ మిలా దున్నభి మ హాశాంతి యాత్రను ఈనెల 21న ఉదయం నగరంలో నిర్వహిస్తున్నట్లు సీరత్ కమిటీ విశాఖ జిల్లా విభాగం అధ్యక్షుడు అబ్దుల్ మునీర్ అన్నారు. సోమవారం ఉదయం విజేఎఫ్ ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర ప్రభుత్వ మహాళా కళాశాల నుంచి బయలుదేరి జగదాంబ మీదుగా హజరత్ ఇషాక్ మదీనా ఔలియా రెహమతుల్లా అలైహి దర్గావద్ద ముగుస్తుంది. ఈ సమావేశంలో కమిటీ గౌరవఅధ్యక్షుడు హైదర్ ఆలీ సింకా, ఎం.మెహబూబా అలీఖాన్, షేక్ అహ్మద్ వలి, మెహబూబా షరీఫ్, సయ్యద్ అమీర్ జాన్ బురాని భాషా, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం ఏఈవోగా భ్రమరాంబ భాధ్యతల స్వీకరణ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి సత్యదేవుని సన్నిధిలో శ్రీమతి బ్రమరాంబ టైపిస్ట్ గా ఉద్యోగంలో జాయిన్ అయి అంచలంచెలుచా ఎదిగి నేడు 1-9-2018వ తేదీన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన బ్రమరాంబ ఆదివారం అన్నదానం,సన్నిధి విభాలకు భాద్యతలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి బ్రమరాంబ న్యూస్99 ప్రతినిధితో మాట్లాడుతూ సత్యదేవుని ఆలయంలో నీతితో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాకు ఈ అవకాశము కల్పించిన కార్యనిర్వహణాధికారి వార్కి, దేవస్థానం చైర్మెన్, అసిస్టెంట్ కమీషనర్ మరియు యావన్మంది సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# యానం చేరుకున్న మంత్రి మల్లాడి

యానాం: ఇటీవల కారైకల్‌లో సంభవించిన తుఫాను బాధితు లకు సేవలు అందించి బిజిబిజీగా గడిపిన పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సోమవారం రాత్రి యానాం చేరు కున్నారు. ఈనెల 15న పుదుచ్చేరి బయలుదేరి వెళ్ళి పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి మంత్రులతో కారైకల్‌లో సంభవించిన పెనుతుఫాను బాధితలకు ప్రభుత్వ పరంగా సహాయ కార్యక్రమాలు అందించి అక్కడ నుండి 17న ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణాలో పర్యటించి కాంగ్రెస్‌లో టిక్కెట్‌రాని నాయకులతో పుదుచేరి సిఎం సి. నారాయణసామి, మంత్రి మల్లాడి బుజ్జగించి అక్కడ నుండి బయలుదేరి వైజాగ్ చేరుకుని రోడ్డుమార్గంలో ఈ నెల 21న జరగనున్న జాతీయ మత్స్యకార దినోత్సవంలో పాల్గొని 22న తిరిగి పుదుచ్చేరి వెళ్ళనున్నారు.

## రోగులకు సకాలంలో వైద్యసేవలందించండి - ఎపిపి రమేష్

పెద్దాపురం: మండలంలోగల కాండ్రకోట పిహెచ్‌సి పరిధిలనో రోగులకు సకాలంలో వైద్య సేవలందించేందుకు వైద్యులు, సిబ్బంది కృషిచెయ్యాలని పెద్దాపురం మండల పరిషల్ ఆధ్యక్షులు, గుడాల రమేష్ అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గవరసాని, శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నేపధ్యంలో అనేక వ్యాధులు ప్రభావం చూపుతున్నందున ప్రజలను అప్రమత్తం చెయ్యాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని కోరారు. చైర్మన్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు మందుల కొరతను తీర్చడానికి, అనంతరం ఆసుపత్రి అభివృద్ధికి చేయవలసిన పనులపైన సమీక్షంచారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, డాక్టర్ ధనలక్ష్మీ, యు.డి.సి. శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాపురంలో ప్రజావాణి

పెద్దాపురం: పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఏడుఆర్జీలు వచ్చినట్లు ఆర్డీవో వసంతరాయుడుతెలిపారు. గుమ్మరేగుల నుండి రేషన్ షాపుకు,తొండంగి మండలం ఎవి నగగరం నుండి ఇంటి పట్టాకి, పెద్దాపురం నుండి పట్టాదార్ పాస్ పుస్తకాలకు రెండు, ఇంటి ఆక్రమణకు సంబంధించి ఒకటి, ప్రతిపాడు మండలం నుండి అంగన్‌వాడి ఉద్యోగం నిమిత్తం ఒకటి, ఎస్ తిమ్మాపురం నుండి పందుల పెంపకం ఆపాలని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

## సిఎస్‌సి (కామన్ సర్వీస్ సెంటర్లు)/ మీ- సేవా సెంటర్లు ఆన్ లైన్ సేవలు

విశాఖపట్నం: రావాణాశాఖకు సంబంధించిన దాదాపు 80 రకాల సర్వీసులను ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు మీ-సేవా మరియు సిఎస్‌సి సెంటర్ల ద్వారా చేసుకొనేందుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది. లైసెన్స్ రెన్యువల్, హైప్తికేషన్ రద్దు, హైప్తికేషన్ జత చేయుట డూప్లికేట్ లైసెన్సు మొదలగు పనులు అన్ని దగ్గరలో ఉన్న మీ-సేవా లేదా సిఎస్‌సి కేంద్రాలలో ఆయా పనులు చేసుకొనవచ్చును, ఇబ్బంది కలిగిన యెడల ఆ సెంటర్లు వారు కార్యాలయ సిబ్బందికి ఫోను చేసి సలహాలు అడగవచ్చు.

మీ- సేవా కేంద్రాలలోనే కాకుండా డీలర్ల వద్ద కూడా ఆయా సర్వీసులు పొందవచ్చు, ఎవరైనా అసోసియేషన్ పరంగా ముందుకు వచ్చిన యెడల వారికి సెంటరు నడుపుకొనేందుకు అవకాశం కప్పిస్తామని, మీ - సేవా సిబ్బందికి శిక్షణ ఇస్తామని ఏఏ పనులకు ఏయే ఫారాలు ఇవ్వాలి మరియు ఫీజులు వివరాలు తెలుపు పట్టికను ప్రదర్శించాలని, అధిక ఛార్జీలు వసూలుచేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడునని, గుర్తింపు డాక్యుమెంట్ రద్దుచేయబడునని, ఈ విషయంలో జిల్లా కో ఆర్డినేటర్ సిఎస్‌సి మరియు మీ-సేవా ఫోను నెంబరు 9989880363 చొరవ తీసుకొని సిబ్బంది అందరూ శిక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం ఉప రవాణా కమీషనర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# నేడు సత్యదేవుని తెప్పోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తెప్పమహోత్సం నేడు అంగరంగ వైభవంగా కనులు మిరుమిట్లు గొలిపే విధంగా జరుగును. ప్రతీ సంవత్సరం కార్తీకమాసము క్షిరాబ్దిద్వాదశి రోజున రోజున తెప్పోత్సవం నిర్వహించడం ఇక్కడ అనవాయితీగా వస్తుంది. నేడు సాయంత్రం 5 గం.లకు స్వామి, అమ్మవార్లను పల్లకీలో పంపాతీరం వద్దకు తోడ్కొని వస్తారు.పంపాతీరం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై స్వామి, అమ్మవార్లను ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం తులసిదాత్రి పూజలు నిర్వహిస్తారు.

అనంతరం సాయంత్రం 6 గం.ల నుండి పంపాసరోవరంలో శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్పమహోత్సం అత్యంత వైభవంగా జరుగును. కావున భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్ప మహోత్సవంను తిలకించవలసిందిగా దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర కోరారు.

# రాష్ట్రస్థాయి కబాడీ పోటీలకు ఆరుగురు ఎంపిక


యానాం: విజయనగరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబాడీ పోటీలకు ఆరుగురు క్రీడా కారులు ఎంపిక అయినట్లు యానాం శాయి సెంటర్ ఇన్‌చార్జి రాయుడు తెలిపారు. ఈనెల 20న విజయనగరంలో రాజీవ్‌గాంధీ క్రీడామైదా నంలో జరిగే కబాడీ పోటీలకు ఆరుగురు క్రీడాకారులు తరలి వెళ్ళనున్నారన్నారు. కె. గణేష్, విజయనగరం జిల్లా, ఎస్‌కె. అబ్దుల్ కర్నూలు, బి. వెంకట్‌నాథ్ తూర్పుగోదావరి జిల్లా, లక్ష్మారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, సమరసింహారెడ్డి ప్రకాశం జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. శాయి కబాడీ కోచ్ కె. భాస్కరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు ఎఎంపిక కమిటీ సభ్యుడుగా టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు.

**జాతీయ పోటీలకు యానాం విద్యార్థి**

రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పీతాని మహేశ్ చిత్రకళ పోటీలలో మంచి ప్రతిభ కనభరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికఅయినట్లు విద్యాశాఖ అధికారి కాలేశాయినాద్ స్కూల్ హెచ్‌ఎం గుత్తుల సూర్యనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితియ స్థానం సాధించారన్నారు. ఈ నెల 14న జరిగిన చిత్రలేఖన పోటీలలో విద్యుత్ పొదుపు అనే అంశంపై తృతియ బహుమతి సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరిలో జరిగిన ఒక కార్య క్రమంలో ముఖ్యమంత్రి వి. నారాయణసామి మహేశ్‌కు ప్రశంసా పత్రాలను అందచేసి అభినందించారు. డిసెంబర్ 12న న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పాఠశాల ఉపాధ్యాయుడు ముమ్మడి వీరనాగ ప్రసాద్‌తో కలిసి వెళ్ళనున్నారు.

# హామీలు అమలుకాకుంటే ఉద్యమం తప్పదు

## - వైకాపా నాయకుడు యర్రాపాత్రుడు



మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలోని రాచపల్లి సమీపంలో నిర్మితమవుతున్న అన్‌రాక్ భూనిర్వాసితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయకపోతే భారీఎత్తున ఉద్యమం చేపడతామని భూనిర్వాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, వైకాపా సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు స్పష్టం చేశారు. స్థానిక యువతతో కలిసి సోమవారం ఉప తహసీల్దార్ శ్రీనివాసరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యర్రాపాత్రుడు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలుచేయాలంటూ పలుమార్లు అధికారులకు వినతి పత్రాలను అందించినా ఫలితం లేకపోయిందన్నారు. కర్మాగారాన్ని తక్షణమే తెరిపించి, యువతకు ఉపాధి కల్పించడంతో పాటు పాడిపశువుల మంజూరు, నిర్వాసిత కుటుంబాలకు రెండేసి సెంట్ల భూమి ఇవ్వాలన్నారు. దీనిపై శుక్రవారం లోగా న్యాయం చేయకపోతే భారీ ఉద్యమం చేపడుతున్నట్లు చెప్పారు.

దీనిపై ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ సంఘం అధ్యక్షులు రుత్తల తాతాజీ, మాకిరెడ్డి అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**శివాలయాలకు పోటెత్తిన భక్తులు**

మాకవరపాలెం; మాకవర పాలెం మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీకమాసంలో వచ్చే సోమ వారం కావడంతో పరిసర ప్రాంతాలకు చెందిన మహి ళలు చేరుకొని ప్రత్యేక పూజ లు చేశారు.

# అట్టహాసంగా సిఆర్‌సి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## అధ్యక్షునిగా కనికిరెడ్డి, కార్యదర్శిగా అశోక్ రెడ్డి



రావులపాలెం : కాస్మోపోలిటన్ రిక్రియేషన్ క్లబ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక శాసన సభ్యులు చిర్ల జిగ్గిరెడ్డి అధ్యక్షతన జరిగిన సిఆర్‌సి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధిగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ పేరు ప్రఖ్యాతలు పెంపొందించారని, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సిఆర్‌సి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసారు. అధ్యక్షునిగా మల్లిడి కనికిరెడ్డి, ఉపాధ్యక్షునిగా దండు వెంకట సత్య సూర్యనారాయణరాజు, కార్యదర్శిగా కర్రి అశోక్‌రెడ్డి, కోశాధికారిగా సిహెచ్. గోపాలకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా చెక్కల సూరిబాబులతో పాటు డైరెక్టర్లుగా మల్లిడి ఆంజనేయరెడ్డి (సిటి), నల్లమిల్లి వీరరాఘవరెడ్డి, ఎమ్.వి.ఎస్.ఎస్.ఎస్.ఆర్. కృష్ణంరాజు, మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు, చిర్ల కనికిరెడ్డి, కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, కర్రి సుబ్బారెడ్డి, మల్లిడి రంగారెడ్డి, కుడిపూడి శ్రీనివాసరావు, మోటూరి ప్రకాశరావులు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భముగా నూతన కమిటీని పూలమాలలు వేసి దుస్సాలువాలతో సత్కరించారు. అనంతరం కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి, సిఆర్‌సి రూపశిల్పి డా॥ గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరి)ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి దంపతులు ఉసిరిచెట్టువద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు హాజరయ్యారు.

ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ సమాజంలో స్నేహ సంబంధాలు పెంపొందించుకోడానికి, స్నేహభావంతో ఆహ్లాద కరమైన వాతావర ణంలో విందు భోజనం చేయడంతో మంచి ఆరోగ్యాన్ని సైతం పొందుతారని అన్నారు. సిఆర్‌సి కళాప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లిటిల్‌ఫ్లవర్ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. నృత్యప్రదర్శనలు, సినీ ఆర్కెస్ట్రా ప్రేక్షకుల్ని మంత్రముగ్దుల్ని చేసాయి. పవిత్ర వన మహొత్సవానికి సిఆర్‌సి సభ్యులు కుటుం బసమేతంగా హాజరై ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.

అనంతరం ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట చెల్లయ్య, జడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, డిసిఎమ్‌ఎస్ చైర్మన్ కె.వి. సత్యనారా యణరెడ్డి, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ, కంకటాల వెంకటరత్నం (నాని), కర్రి సుబ్బారెడ్డి, కర్రి నాగిరెడ్డి, తేతలి పద్మనాభరెడ్డి, కుడిపూడి శ్రీనివాస్, సత్తి రామ కృష్ణారెడ్డి, డి. వెంకటరెడ్డి, ఎస్సై సిహెచ్. విద్యాసాగర్, లిటిల్‌ఫ్లవర్ స్కూల్ డైరక్టర్ పివిఎస్ సూర్యకుమార్, పివివి లక్ష్మి, సిఆర్‌సి డైరెక్టర్లు, సిఆర్‌సి సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భాజాపా గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ



కాకినాడ : భారతీయ జనతా పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రతీ సోమ వారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం ఈ వారం జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య మాట్లాడుతూ ఈరోజు అనేక అర్జీలు రావడం జరిగింది. ఇందులో ముఖ్యంగా నగరంలోని పార్కులో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు సరిగ్గా ఇవ్వకపోవడంతో వారు తమ గోడు చెప్పుకోవడానికి వచ్చారు. పార్కులో కమిటీలు ఏర్పాటు చేయక పోవడంతో వీళ్లకి రావాల్సిన నిధులు ఆగిపోయాయి అని అధికారులు చెప్తున్నారు అని వారు వాపోయారు. ఈ విషయం పై కార్పొరేషన్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అసలు ఎన్ని పార్కు లకు కమిటీ లు ఉన్నాయి ఎన్ని రద్దు అయ్యాయి అన్న విషయం చెప్పాలి. ఈ పార్కుల కమిటీల పేరుతో తెదేపా జన్మభూమి కమిటీ సభ్యులు అవినీతికి పాల్పడినట్లు గతం లో కూడా అనేక ఫిర్యాదులు వచ్చాయని, ఈ విషయం పై పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఆటల్ బిహారి వాజ్పాయ్ గారు ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం వారికి 25 పైసల వడ్డీ రుణాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం చెప్తే ఈ టిడీపీ ప్రభుత్వం దాన్ని సరిగ్గా అమలు చేయకుండా వారి నుండి అధికంగా వడ్డీ వసూలు చేసి ఆ వడ్డీ లు మళ్లీ మీకు అకౌంటు లోకి వేస్తామని చెప్పి సంవత్సరాలు గడిచినా అవి రాకపోవడంతో ఆ మహిళలు కార్పోరేషన్ అధికారులకు లకు మొరపెట్టుకున్న లాభం లేకుండా పోయింది. ఇందులో చాలా పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని, జరుగుతున్న అవినీతి ని బట్ట బయలు చేసే వరకు పోరాటం చేసి వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీవిన్స్ కన్వీనర్ కెంగం హరి రామ ప్రసాద్, కార్పొరేటర్ లు నల్లబిల్లి సుజాత, గోడి వెంకట సత్యవతి, నగర అధ్యక్షులు చిట్నీడి శ్రీనివాస్, బండారు భాస్కర్, దిలీప్ కుమార్ సదనాని, కవికొండల భీమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# సాంగ్ కోసం నగ్నంగా..



బుల్లితెర నటిగా సారా ఖాన్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పలు టివి షోలు, సీరియల్స్ తో సారా ఖాన్ దూసుకుపోతోంది. హిందీ బిగ్ బాస్ 4 లో అవకాశం దక్కించుకోవడంతో ఆమె పాపులారిటీ మరింతగా పెరిగింది. బోల్డ్ ఫోటో షూట్స్, బికినీ అందాలతో సారా ఎప్పుడూ అభిమానులని కనువిందు చేస్తూ ఉంటుంది. తాజాగా సారా ఖాన్ అందాలా ప్రదర్శనలో హద్దులు దాటేసింది. ఏకంగా నగ్నంగా ఫోజు ఇచ్చి షాక్ కి గురిచేసింది. ప్రస్తుతం సారా ఖాన్ న్యూడ్ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సారా ఖాన్ ప్రస్తుతం బ్లాక్ హార్ట్ అనే సాంగ్ లో నటిస్తోంది. ఈ సాంగ్ ప్రచారం కోసం తాజాగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ లో సారా మతిపోగొట్టేలా నగ్నంగా కనిపిస్తోంది. సారా బోల్డ్ ఫోజుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. కొందరి ఇంతలా రెచ్చిపోయింది ఏంటి అని ఆశ్చర్యపోతున్నారు. ఈ సాంగ్ ని నవంబర్ 22 న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. అందాల ఆరబోత కొత్తేమి కాదు సారా ఖాన్ కు అందాలు ఆరబోయడం కొత్తేమి కాదు. టివి షోలు, కొన్ని చిత్రాలలో నటించి గుర్తింపు తెచ్చుకున్న సారా ఖాన్ సోషల్ మీడియాలో తన బికినీ ఫోటోలతో యువతకు మరింతగా చేరువైంది. ఘాటు అందాలతో రెచ్చిపోయే సారా ఇలా నగ్నంగా ఫోజు ఇవ్వడం ఇదే తొలిసారి. గతంలో పలుసందర్భాల్లో హద్దులు దాటే అందాల ప్రదర్శనతో నెటిజన్ల నుంచి చివాట్లు తిన్న సారా ఖాన్ కు ఈ న్యూడ్ ఫోటో నుంచి ఎలాంటి ఫీడ్ బ్యాక్ వస్తుందో చూడాలి. బాత్ టబ్ వీడియో వైరల్ కొన్ని నెలల క్రితం సారా ఖాన్ బాత్ టబ్ లో స్నానం చేస్తున్న వీడియోలో వైరల్ అయ్యాయి. ఆ సందర్భంలో పెద్ద వివాదమే చెలరేగింది. పబ్లిసిటీ కోసమే ఆమె ఇలా చేస్తోంది అంటూ సోషల్ మీడియాలో అభిమానులు పెద్ద ఎత్తున ట్రోల్ చేశారు. కొన్ని రోజుల తరువాత ఆ వివాదం గురించి సారా ఖాన్ క్లారిటీ ఇచ్చింది.

తన చెల్లి ఆర్య ఖాన్ పొరపాటున ఆ వీడియోని నెట్ లో అప్లోడ్ చేసిందని, అందుకు క్షమించాలని సారా ఖాన్ కోరిన సంగతి తెలిసిందే. వదిలేసి వెళ్ళిపోయింది అదే విధంగా తన చెల్లి ఆర్య ఖాన్ తనతో గొడవపడి వెళ్లిపోయిందని ఇంస్టాగ్రామ్ వీడియో ద్వారా పేర్కొంది. నా చెల్లిలా కాకుండా నా కూతురిలాగా చూసుకున్నానని అయినా కూడా వదిలేసి వెళ్లిపోయిందని సారా ఖాన్ బోరున ఏడ్చేసింది. తాను ఎప్పటికి తన చెల్లి క్షేమమే కోరుకుంటానని సారా ఆ వీడియోలో తెలిపింది.

# పవర్‌ఫుల్ పాత్రలో పవన్ కల్యాణ్..



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ద ృష్టంతా ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలపైనే నిలిచింది. ఇక సినిమాల్లో నటిస్తాడా అనే ప్రశ్నలకు రకరకాల సమాధానం వస్తున్నాయి. కానీ పవర్‌స్టార్ మాత్రం సినిమాలపై పెదవి విప్పడం లేదు. కానీ మీడియాలో మాత్రం పవన్ సినిమాపై తాజాగా ఓ వార్త హల్‌చల్ చేస్తున్నది. కొందరు నిర్మాతలు కూడా పవన్ సినిమా చేయడం గ్యారంటీ అని నొక్కి చెబుతున్నారు.

ఇంతకీ పవన్ చేసే సినిమా ఏంటీ? ఎవరి కోసం చేస్తున్నారనే వార్తల వివరాల్లోకి వెళితే.. టాలీవుడ్ సినీ వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం.. ప్రస్తుతం పవన్ కల్యాణ్ కోసం ఓ రాజకీయ నేపథ్యంగా సాగే సినిమా కోసం కథ సిద్ధమైందట. ఈ సినిమాలో పవర్ స్టార్ నటించనున్నట్టు వార్తలు బలంగా చెబుతున్నాయి. ప్రస్తుత రాజకీయాలు, పవన్ ఆలోచనా విధానానికి తగినట్టుగా సినిమా కథ ఉండనున్నదట. పవర్ ఫుల్ రాజకీయ వేత్తగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పవన్ కల్యాణ్ ఓ పవర్ ఫుల్ రాజకీయ వేత్త పాత్రలో కనిపిస్తారట. ఆయన పాత్ర నిడివి కేవలం 45 నిమిషాలు మాత్రమే ఉంటుందట. కానీ సంచలనాలకు వేదికయ్యే స్పెషల్ రోల్‌గా మలువబోతున్నరట. ఈ చిత్రంలో ఓ యువ హరో కూడా నటిస్తున్నట్టు తెలిసింది. గోపాల గోపాల చిత్రంలో స్పెషల్‌గా గతంలో కూడా పవన్ కల్యాణ్ స్పెషల్ రోల్‌లో కనిపించారు కూడా. గోపాల గోపాల చిత్రంలో స్పెషల్ ఎంట్రీ ఇచ్చి సినిమాను హిట్‌గా మలిచాడు. ప్రస్తుతం అదే స్కీమ్‌లో కథను అల్లుతున్నారట. ఈ సినిమాను ఏపీ ఎన్నికల సమయంలో విడుదల చేస్తే విధంగా ప్లాన్ చేస్తున్నారట. పవన్‌తో నేల టికెట్ నిర్మాత పవన్‌తో నేల టికెట్టు నిర్మాత రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని తెరకెక్కించే ప్లాన్‌లో ఉన్నారని సమాచారం. ఖమ్మం జిల్లాకు చెందిన రామ్ తాళ్లూరికి జనసేనతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. నేల టికెట్టు సినిమా ఆడియో ఫంక్షన్‌కు పవన్ కల్యాణ్ హాజరైన సంగతి తెలిసిందే.

# విజయ్ దేవరకొండ ఫిదా..



లక్కీ మీడియా బ్యానర్‌పై ప్రముఖ నిర్మాతలు బెక్కెం వేణుగోపాల్, రియాజ్ నిర్మించిన చిత్రం హుషారు. శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన ఈ సినిమా డిసెంబర్ 7న రిలీజ్‌కు సిద్ధమవుతున్నది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన హుషారు సినిమా పాటలు, ట్రైలర్లకు మంచి క్రేజ్ నెలకొని ఉన్నది. ఈ సినిమా పాటను కాకినాడలో జరుగుతున్న డియర్ కామ్రేడ్ షూటింగ్‌లో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా ఇటీవల రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ప్రస్తుతం కాకినాడలో నా సినిమా షూటింగ్ జరుగుతున్నది. నిర్మాత బెక్కెం వేణుగోపాల్, దర్శకుడు హర్ష నా సెట్‌కు వచ్చి హుషారు సినిమా పాటను రిలీజ్ చేయమని అడిగారు. ఇప్పటికే సిద్ శ్రీరాం పాడిన పాటను విన్నాను. ఫ్రెండ్ షిప్ ఆధారంగా రూపొందించిన మూడో పాటను రిలీజ్ చేయమన్నారు అని విజయ్ దేవరకొండ అన్నారు. పెళ్లిచూపులకు ముందే నాకు పాట రిలీజ్‌కు ముందు ఈ సినిమాతో ఉన్న ఆసక్తికరమైన విషయాన్ని విజయ్ దేవరకొండ చెప్పారు. వాస్తవానికి పెళ్లిచూపులకు ముందే హర్ష నాకు ఈ సినిమా స్క్రిప్టు పంపించారు. స్క్రిప్టు చదువుతున్నప్పుడే నాకు విపరీతంగా నవ్వు వచ్చింది. మాకు నచ్చే అర్బన్ టైప్ కామెడీ ఉంటుంది. ట్రైలర్ చూసినప్పుడు కూడా అదే ఫీలింగ్ కలిగింది. హుషారులో ఫ్రెండిష్ సాంగ్‌ను మీరు బాగా ఎంజాయ్ చేస్తారనుకొంటాను. హర్ష పోస్టర్, ట్రైలర్లను చూస్తుంటే నాకు పెళ్లిచూపులు రోజులు గుర్తుకొస్తున్నాయి. మొదటి సినిమా అప్పుడు ఉండే ఉత్సాహం హర్షలో కనిపిస్తున్నది. ట్రైలర్ చూసి ఎంజాయ్ చేసి ఉంటారు. ఈ పాటను కూడా ఎంజాయ్ చేయండి అని విజయ్ దేవరకొండ అని అన్నారు. విజయ్ దేవరకొండతో ఫ్రెండిషిప్ పాట నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ.. విజయ్ దేవరకొండతో మంచి రిలేషన్ ఉంది. అందుకే కాకినాడలో జరిగే షూటింగ్‌కు వచ్చి విజయ్ దేవరకొండను కలిశాం. మా హుషారు చిత్రంలోని ఫ్రెండిషిప్ పాటను రిలీజ్ చేయమని అడగ్గానే సంతోషంగా ఒప్పుకొన్నారు. విజయ్ దేవరకొండ చేతులు మీదుగా ఈ పాటను రిలీజ్ చేయించడం ఆనందంగా ఉంది అని అన్నారు. విజయ్ దేవరకొండతో రిలీజ్ చేయించడం దర్శకుడు హర్ష మాట్లాడుతూ.. పెళ్లిచూపులకు ముందు నుంచి నాకు విజయ్ దేవరకొండతో పరిచయం ఉంది. అప్పట్లో ఈ స్క్రిప్టును ఆయనకు పంపాను. చాలా బాగుందని అప్పట్లో రెస్పాన్స్ ఇచ్చారు. ప్రస్తుతం అదే సినిమాకు సంబంధించిన పాటను విజయ్ దేవరకొండతో రిలీజ్ చేయించడం ఆనందంగా ఉంది అని అన్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు తేజస్ కంచెర్ల ,తేజ్ కూరపాటి ,దినేష్ తేజ్ , అభినవ్ మేడిశెట్టి హీరోలుగా, దక్ష నగరకర్, ప్రియా వడ్లమాని, హేమల్ హీరోయిన్లు గా నటించారు. అర్జున్ రెడ్డి లో శివ క్యారెక్టర్ తో అవార్డు దక్కిన్చుకున్నా రాహుల్ రామ క ృష్ణ ముఖ్య పాత్ర లో నటించారు. అర్జున్ రెడ్డి ఫేం రాజు తోట సినిమాటోగ్రఫిని అందిస్తున్నారు.



# ముద్దు సీన్ల రచ్చ: నా కూతురుతో చేయిస్తా...

## డబ్బు కోసమే అంటూ మరో దర్శకుడి వాగ్వాదం!




అర్జున్ రెడ్డి, ఆర్‌ఎక్స్ 100 తర్వాత తెలుగు సినిమాల్లో ముద్దు సీన్ల జాఢ్యం పెరిగిపోతుందనే చర్చమొదలైంది. ఇప్పుడు '24 కిస్సెస్' పేరుతో ఏకంగా సినిమా వస్తుండటంతో ఓ న్యూస్ ఛానల్ వారు తెలుగు సినిమాల్లో ముద్దు సీన్ల ధోరణి అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్చా కార్యక్రమంలో ఆర్‌ఎక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతితో పాటు, 24 కిస్సెస్ దర్శకుడు అయోధ్య కుమార్, హీరోయిన్ హెబ్బా పటేల్, చిత్ర బ ృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినిమావారికి, చర్చలో పాల్గొన్న సామాన్యులకు మధ్య ఆసక్తికర వాగ్వివాదం చోటు చేసుకుంది. నాకు అయోధ్య కుమార్ పర్సనల్‌గా పరిచయం లేదు. 'మినుగురులు' సినిమా చూసినపుడు ఆయన చాలా గొప్ప డైరెక్టర్, మంచి సినిమా తీశాడు అనుకున్నాను. ఇప్పుడేమో 24 కిస్సెస్ అంటూ ముద్దు సీన్ల సినిమా తీశాడు. డైరెక్టర్‌గారు ఏమీ అనుకోకపోతే నేను ఓ విషయం అడుగుతాను. ఇలాంటి మ్నుద్దు సీన్లు ఉన్న సినిమాలో హీరోయిన్‌గా మీ బంధువులను ఎందుకు పెట్టలేదు? అంటూ ఓ రిపోర్టర్ ప్రశ్నించారు. నా కూతురుతో కూడా చేయిస్తాను నాకింకా పెళ్లి కాలేదు, నాకు కూతురు ఉంటే తప్పకుండా ఆమెతో ఈ సినిమా చేయించేవాడిని, ఈ విషయంలో మీరు అనవసరంగా గొడవ చేయకుండా నేను చెప్పేది పూర్తిగా వినండి. ఇటువంటి సినిమా, ఇటువంటి సినిమా అంటున్నారు. ఈ సినిమాలో కూడా హీరో పిల్లల హక్కుల కోసం పోరాడే యాక్టివిస్ట్. మీరు ఈ సినిమా పూర్తిగా చూసిన తర్వాత మాట్లాడండి. 24 ముద్దులు అనే దానికి ఒక కారణం ఉంది, దాని వెనక ఒక కథ ఉంది... అని దర్శకుడు అయోధ్య కుమార్ స్పష్టం చేశారు. అది నటన మాత్రమే, నిజం కాదు... నా కూతురు యాక్టింగ్ చేస్తానంటే వద్దంటానా? (మధ్యలో రిపోర్టర్ కల్పించుకుని ముద్దు సీన్ చూపిస్తూ.... ఇటువంటి యాక్టింగ్ చేస్తానన్నా ఒప్పుకుంటారా?), అక్కడ ముద్దు పెట్టుకోవడం నిజం కాదు, అది కేవలం నటన మాత్రమే అని అయోధ్య కుమార్ వ్యాఖ్యానించారు. సోషల్ కాజ్ పరంగా పెద్ద మూవీ తీయాలనుకుని ప్రొడ్యూసర్ దగ్గరకు వెళితే వారు సపోర్ట్ చేస్తారా? తీయడానికి ముందుకు వస్తారా? అనే ప్రశ్నకు అయోధ్య కుమార్ స్పందిస్తూ... 'మినుగురులు' లాంటి సినిమా తీస్తే సమాజం ఎలాగైతే చూడటానికి ముందుకు రాదో, అలాగే నిర్మాతలు కూడా 'మినుగురులు' లాంటి సినిమాలు తీయడానికి ముందుకు రారు అని తెలిపారు. అలాగని సమాజాన్ని చెడగొట్టే సినిమాలా? చర్చా వేదికలో పాల్గొన్న ఒక వ్యక్తి మైక్ అందుకుని అందుకుని.....

అలాగని డబ్బు కోసం ముద్దులు పెట్టే



సినిమాలు తీసి సమాజాన్ని చెడగొడతారా? అని ప్రశ్నించారు. దీంతో వెంటనే '24 కిస్సెస్' టీమ్‌లోని ఒక వ్యక్తి ఫైర్ అయ్యారు. దీంతో చిన్న గొడవ జరిగింది. నేను డబ్బు కోసం సినిమాలు తీయడం లేదని అయోధ్య కుమార్ స్పష్టం చేశారు. మీరు సమాజానికి ఏమిచ్చారో చెప్పండి 'ఆర్‌ఎక్స్ 100' దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ... ఇటువంటి సినిమాలే తీయండి, ఇటువంటి సినిమాలు తీయొద్దు అని చెప్పడానికి మీరెవరు? సమాజం అని మాట్లాడేవారు ముందు మీరు ఈ సమాజానికి ఏమిచ్చారో చెప్పాలి. నేను కూడా ఇదే సమాజంలో ఉన్నాను అంటూ ఫైర్ అయ్యారు.





# స్వామియే శరణమయ్యప్ప

## మార్మోగిన బర్మా క్యాంప్

- గత 17 సం, రాలుగా అయ్యప్పసేవలో..
- స్వామి సేవ నా పూర్వజన్మ సుకృతం
- భారీ అంబలం పూజా నిర్వహించిన డాక్టర్ బొగ్గు శ్రీను



కంచరపాలెం ( విశాఖ ఉత్తరం ) : గ్రేటర్ విశాఖ ఉత్తరనియోజకవర్గం 37 వ వార్డ్ పరిధిలోని ప్రాంతాలన్నీ అయ్యప్ప శరణు ఘోషతో మారుమ్రోగయి. కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జై భారత్ నగర్‌లో సంఘసేవకుడు,గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను స్వామి ఆధ్వర్యంలో అంబలం పూజ ( పడిపూజ )ను ఘనంగా నిర్వహించారు.

బొగ్గు శ్రీను నివాసం వద్ద అయ్యప్ప పీఠాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన స్వాములు హాజరైనారు. ఆంధ్ర జేసుదాసు తాటిపాక కృష్ణ గురుస్వామి పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలు చేపట్టారు.

ముందుగా గణపతి , లక్ష్మీదేవి పూజ నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామి పూజ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బొగ్గు శ్రీను మాట్లాడుతూ తనకు చిన్నతనం నుండి ఆధ్యాత్మిక భావాలు కలవాడినన్నారు. తదుపరి విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర సరస్వతి మహా స్వామి వారి అనుగ్రహంతో ఆధ్యాత్మిక కార్యక్రమలు నిర్వహిస్తున్నామని అన్నారు.

తాను గత 17 సం, నుండి అయ్యప్ప మాల ధరిస్తూ ఆ స్వామి సేవలో ఉన్నానని తెలియజేసారు. స్వామి వారి కరుణ కటాక్షాలతో గత 2 సం,నుండి తన సొంత నిధులతో స్వాముల దీక్ష కాలంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నామని తెలియజేసారు. అలాగే సమాజ శ్రేయస్సు కోసం తనవంతుగా పలు ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా చైతన్యాన్ని కల్పిస్తున్నానాని తెలియజేసారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నిరాశ్రయులకు తన సొంత నిధులతో ఆసరాగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధికి నిత్యం నిమగ్నమై ఉన్నామన్నారు. అనంతరం తాటిపాక కృష్ణ స్వామికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.



## కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవాలకు
# ఉడుపురాట ముహూర్తం



బురుజుపేటః శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జరగబోయే మార్గశిర మాసోత్సవములకుగాను శుభారంభ సూచికగా జరుపబడు, రాటముహూర్తంలో భాగంగా సోమవారం రాట వేయడం జరిగినది. ప్రతీ సంవత్సరం కార్తీక శుద్ధ ఏకాదశి రోజున రాట వేసి ముహూర్తం చేయుట ఆనవాయితీగా వస్తున్నది. ఆ సాంప్రదాయం ప్రకారం నాదస్వర సుస్వారాలతో, వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు జాకెట్టు ముక్కలు, పసుపు, కుంకుమ, అమ్మవారి తాంబూలం అందజేయయడం జరిగినది. ఈ రాట ముహూర్తమునకు విచ్చేసిన స్థానిక శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్‌కు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపకలెక్టర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.జె. మాధవి, ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ డబ్ల్యూ భాస్కరరావు మరియు మాజీ ధర్మకర్తలు వూన విజయ కుమార్, చీదరాల దుర్గా ప్రసాద్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, పి. రామారావు, ఎస్. సూర్యకుమారి, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్ వి. రమణ, సహాయ ఇంజనీరు కె.ఎస్ఎన్.మూర్తి, పర్యవేక్షకులు రాజు, పి. శ్రీనివాస్, వేదపండితులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాఖపట్నం వాస్తవ్యులైన కె. కాశీ విశ్వనాధం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంనందు జరుగు వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం 1,00,001/-లు విరాళంగా చెక్కు రూపంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబుకు అందజేశారు.

# జాతీయ సమైఖ్యతా 'గీతం'

## సందడి చేసిన వివిధ రాష్ట్రాల విద్యార్థులు

సాగర్‌నగర్ : జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సందడి చేశారు. గీతంలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్,సైన్స్,లా, నర్సింగ్, ఎమ్‌బిబిఎస్, ఎంబిఎ, ఫార్మశీ వంటి కోర్సులు అభ్యసిస్తున్న దాదాపు 500 మంది వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా తమ రాష్ట్ర గీతాలను మాతృ భాషలో ఆలపిస్తూ ఆకట్టుకున్నారు.తమ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించేలా వస్త్రధారణ తో పాటు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో చదవడం ద్వారా ఇతర రాష్ట్రాల విద్యార్థులతో గల స్నేహపూరిత వాతావరణాన్ని వివరించారు.మణిపురి, అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్, విద్యార్థులతో ఆంధ్ర, తెలంగాణ విద్యార్థులు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఒకరి భావాలకు ఒకరు గౌరవం ఇస్తూ వివిధ సంస్కృతులను అర్థం చేసుకోవాలన్నారు.దేశ సమైఖ్యతకు యువత ప్రతిభింబం కావాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరాగాంధి వంటివారు దేశ ఐఖ్యత కోసం చేసిన కృషి స్ఫూర్తి కావాలన్నారు. అన్ని రాష్ట్రాల విద్యార్థులను ఒకే వేధిక పై చూడటం జాతీయ సమైఖ్యతా దినోత్సవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు తమ సందేశాలను వినిపించారు. గీతం విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభ్రధ్రం వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మీ, ప్రొఫెసర్ వై.సత్యనారాయణ, ప్రొఫెసర్ కనకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలకు వైస్ ఛాన్సలర్ బహుమతులు అందజేశారు.

# మహిళల కోసం ప్రత్యేక పిక్నిక్‌కు సర్వం సిద్ధం



విశాఖ సిటీ : మహిళలే సమాజానికి మూలస్తంభాలు. వారు ఎంత ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం అంత బాగుంటుందని అనే ఉద్దేశ్యంతో వీరు మామ వీటీమ్ మరియు విఎంఆర్‌డిఏ నవంబర్ 21న ఉదయం 9 గంటల నుండి ఎంజీఎంలో అతి పెద్ద మహిళా పిక్నిక్ కార్నివాల్ పేరిట ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రతీ మహిళకి ప్రవేశం ఉంటుంది. ఈ రోజుల్లో చాలా మంది మహిళలకు రుతుక్రమంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని దూరం చేసే విధంగా బెలెడి అనే రూపకాన్ని కోయింబత్తూర్‌నుండి తీసుకువస్తు న్నామన్నారు. దీనివలన మహి ళలకు ఎన్నో ఆరోగ్య సమస్యలు నుండి విముక్తి ఉంటుందని, జబర్దస్త్ కామెడీ, విశాఖ రాణి, భలే మహిళ, నేనే రాణి, నేన మంత్రి వంటి కార్యక్రమాలు మరియు మరెన్నో ఫుడ్ స్టాల్స్, గేమ్ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ప్రవేశం కేవలం 50 రూపాయలని, ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేయాలని వీరు మామ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ప్రవేశం ఉచితమని తెలిపారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

### విద్యాశ్రీ పథకానికి
# సి.యం.ఆర్ రూ.3 లక్షలు వితరణ
### అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విజయ్‌మనోహర్



విశాఖపట్నం: జివియంసి పాఠశాలల్లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్ధులకు కార్పోరేట్ కళాశాలల్లో విద్యనందించడానికి ప్రోత్సాహకం గా రూ.3 లక్షలు సి.యం.ఆర్ సంస్థ సోమవారం అందజేసినట్లు అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విజయ్ మనోహర్ పేర్కోన్నారు. సి.యం.ఆర్ సంస్థ యం.డి మావూరి వెంకటరమణ, బాల్యం ప్రాజెక్టు ఆఫీసర్ యస్.టి.వి. రత్నకుమార్, మాడా తదితరులు పాల్గోన్నారు.

### అందరికి కృషితోనే
# అంతర్జాతీయ అవార్డు
### కలెక్టర్ కృతజ్ఞతలు



విజయనగరం : తనకు అంతర్జాతీయ అవార్డు రావడంలో అందరి కృషి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. సోమవారం స్థానిక కృషి భవన్ ఆధునీకరణ అనంతరం పున:కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఇది రైతులకు ఎంతో ఉపయుక్తమన్నారు. శిక్షణలకు సంఘ సభ్యులు చొరవ చూపాలని కోరారు. తాను వ్యవసాయ వాఖలో కమీషనర్‌గా పనిచేసినప్పుడు మూడు అవార్డులు, జిల్లా కలెక్టర్‌గా కళ్యాణ్ అభినయన్‌లో మొదటి ర్యాంకు అవార్డు, ఇప్పుడు పారిస్‌లో నిర్వహించిన పారిస్ పీస్ ఫోరంలో దేశం నుండి జిల్లాలో అమలుచేస్తున్న పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం ప్రజంటేషన్ అంతర్జాతీయ స్థాయిలో మొదటి 10 స్థానాల్లో చోటు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. దానికి కారణం మొదటినుంచి నేను వ్యవసాయ కటుంబంలో పుట్టి వ్యవసాయంపై కాస్త వగామన కల్గివుండటం, అలాగే ఇటీవల మక్కువ మండలందుగ్గేరు గ్రామ సందర్శనలో క్షేత్రస్థాయి ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించటం ఎంతో దోహహదపడిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన రకతదాన శిబిరంలో కలెక్టర& డాక్టర్‌గా తనే స్వయంగా రక్త పోటును పరిశీలించి రక్తదాన శిబిరానికి ఉత్తేజాన్ని ఇచ్చారు. విశాఖ జిల్లా సంఘం నుంచి ప్రసాద్ , సత్యనారాయణ కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జె.వెంకటరమణారెడ్డి, ఆత్మపథక సంచాలకులు ఆశాదేవి. వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కమలాకర్ శర్మ, ప్రవీణ్, జిల్లా ప్రతినిధులు ప్రకాష్, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల**

అంతర్జాతీయ స్థాయిలో ప్యారీస్ ఫోరంలో 120 గ్లోబల్ ఎంట్రీలతో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంలో గ్లోబల్ అవార్డు సాధించి, విజయనగరం వచ్చిన కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్‌ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో వినూత్న ఆవిష్కరణలను ప్రపంచ ప్రముఖుల ముందుంచి విజయనగరం జిల్లా కీర్తిని తీసుకువచ్చారని అభినందనలు తెలియజేశారు.

# రైల్వే జోన్‌ను తక్షణమే ప్రకటించాలి
### ఉపరాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించిన పల్లా



విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్‌లో జరిగిన జూనియర్ ట్రైనీ పరీక్షలో ఉక్కు నిర్వాసితులైన అభ్యర్ధులను (50 శాతం) రిక్రూట్‌మెంట్‌లో తక్షణమే అమలు చేసి మిగిలిన 92 పోస్టుల్లో ఉక్కు నిర్వాసితులకు ఇచ్చే విధంగా తక్షణమే అమసు చేయాలి, విశాఖపట్నంనకు తక్షణమే రైల్వే జోన్‌ను ప్రకటించాలని కోరుతూ గాజువాక నియోజకవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సోమవారం ఉదయం రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డు మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com